18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
మంగళవారం | 24 సెప్టెంబర్ 2024 | పేజీలు 15

ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు
## వేగంగా పరిష్కారం చూపించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురం మేజర్ న్యూస్:
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 510 అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై

మిగతా 3లో

## సర్వేనెంబర్ 159, 160లో, రూ. 5 కోట్లు పంపకాలు!




చెట్టు పేరు చెప్పి కాయలు అమ్మడం అంటే బహుశా ఇదేనేమో. అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గానికి చెందిన ఓ ముఖ్య ప్రజా ప్రతినిధి పేరు చెప్పి ఆ ప్రాంతంలోని పలుచోట్ల ఇప్పటికే వసూళ్ల పర్వం మొదలైంది. అందుకు నిలువుటద్దంగా "నేటి దినపత్రిక సూర్య" సెప్టెంబర్ 21న ప్రచురించిన ఈ కథనం నిలుస్తుందని స్థానిక ప్రజలు బాహాటంగా చెబుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి అయిన బండారు శ్రావణి శ్రీ పేరు చెప్పి పలు రాజకీయ పార్టీల నాయకులు ఓ వెంచర్ ద్వారా ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన రూ.5కోట్లు తమ వైపు మళ్లించుకున్నారని సమాచారం.

మీ పేరు చెప్పి వసూళ్లు.. అమ్మా శ్రావణి మేలుకో!

వెంచర్ పుట్టుకలో అన్ని పార్టీల నేతల హస్తం

హెచ్చరిక బోర్డును పీకేసినా కన్నెత్తి చూడని అహుడా

కార్యదర్శి ప్రమేయంపై గుర్రుగా డీపీవో

విచారణకు ఆదేశిస్తామన్న జిల్లా కలెక్టర్

అనంతపురం(బుక్కరాయసముద్రం), మేజర్ న్యూస్ :

### ఆ వివరాలను కాసింత లోతుగా పరిశీలన చేస్తే..

అనంతపురం జిల్లా,శింగనమల నియోజకవర్గం, బుక్కరాయసముద్రం మండల కేంద్రానికి ఆనుకుని తాడిపత్రి వైపుగా వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఏడు ఎకరాల్లో సర్వేనెంబర్ 159,160లో ఓ వెంచర్ ఏర్పాటు అయింది.

మిగతా 4లో



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో
## వచ్చే ఫిర్యాదులను త్వరగా పరిష్కరించండి
**- జిల్లా ఎస్పీ వి రత్న**

పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : తమకు జరిగిన అన్యాయానికి న్యాయం కోసం సామాన్య ప్రజలు పోలీసు వారిని ఆశ్రయిస్తారని, సమస్యలను సానుకూలంగా విని, చట్ట పరిధిలో విచారణ జరిపి, పూర్తిస్థాయి పరిష్కారం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ వి.రత్న సంబంధించిన పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 76 మంది ఫిర్యాదుదారులతో అర్జీలు స్వీకరించారు. అర్జీదారులతో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సత్వరమే సమస్యలను పరిష్కరించాలని

మిగతా 03 ▸▸



04

ఔను..! ఆ ఇద్దరు
## ఇరుకున పడ్డారు..!!
అందుకే వర్కింగ్ డే రోజున సర్వసభ్య సమావేశం

సెలవురోజులో అయితే పాలకవర్గం అవినీతిని ప్రశ్నిస్తారనా..?

"నేటి దినపత్రిక సూర్య" వరుస కథనాలతో విద్యుత్ ఉద్యోగుల్లో సర్వత్రా చర్చ...

## వదల బొమ్మాళి వదల..

మార్వాడీల కబంధహస్తాల్లో కమలానగర్..

స్థానిక మొబైల్ వ్యాపారాలను వెల్లగొట్టే కుటిల ప్రయత్నం..

మార్వాడీల వ్యవహారాన్ని బట్టబయలు చేస్తున్న స్థానిక వ్యాపారులు..

గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు..



గ్రీవెన్స్ లో అధికారులకు ఫిర్యాదు చేస్తున్న స్థానిక మొబైల్ వ్యాపారులు

అనంతపురం విద్య మేజర్ న్యూస్
చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటామని ఎక్కడో రాజస్థాన్ నుండి అనంతపురంకు వలస వచ్చిన మార్వాడీలు ఇప్పుడు స్థానికంగా ఉన్నవారిని ఇతర ప్రాంతాలకు వలస వెళ్లేలా కుటిల పన్నాగం పన్నుతున్నారు. పైకి మెతకగా.. మంచిగా కలరింగ్ ఇచ్చే ఈ శేట్ సాబ్ ల అంతరంగం మరో విధంగా ఉంది. మొదట మొబైల్ వ్యాపారంలో డిస్ట్రిబ్యూటర్లుగా అనుమతులు తీసుకొని హెూల్ సేల్ కు పరిమితమవుతామని చెప్పి, మొబైల్ రిటైల్ రంగంలోకి అడుగు పెట్టారు. ఆ తర్వాత 40 షాపులు మాత్రమే నిర్వహిస్తామని అంగీకారం తెలిపి, ఇప్పుడు మొబైల్ సర్వీసింగ్ రంగంలోకి కూడా అడుగు పెడుతూ మరో మూడు దుకాణాలను అదనంగా ప్రారంభించేందుకు సిద్ధం చేశారు. ఇదేమిటిది మీరు మొదట చెప్పినదేమిటి ఇప్పుడు చేస్తున్నది ఏమిటని స్థానిక వ్యాపారులు ప్రశ్నించే ప్రయత్నం చేస్తే మీకు దిక్కున్నచోట



మిగతా 04 ▸▸



దంపతులను కబళించిన
## రోడ్డు ప్రమాదం

**టమోటా లోడ్ బండి మీద పడి దంపతులు దుర్మరణం**

**నగర శివారులోని జాతీయ రహదారిలో ఘటన**

**హృదయ విదారకంగా మారిన మృతదేహాలు**

**అబ్బే దొడ్డి గ్రామంలో విషాద ఛాయలు**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్
అనంతపురం నగర శివారులోని నేషనల్ పార్క్ సమీపంలో ఉన్న జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో జిల్లాలోని గుంతకల్లు నియోజకవర్గం గుత్తి మండలం అబ్బే దొడ్డి గ్రామానికి చెందిన దంపతులు హనుమంత రెడ్డి (75) రంగమ్మ (65) అక్కడికక్కడే మృతి చెందిన

మిగతా 2లో

## ఎర్రగుడిలో ఘనంగా గౌరసంద్రం మారెమ్మ దేవత వార్షిక పూజోత్సవం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఎర్రగుడి గ్రామం నందు కొలువదీరిన తల్లి సకల సంపత్ర్ప దాయిని అయిన శ్రీ గౌర సంద్ర మారెమ్మ దేవత ఆలయంలో వార్షిక పూజోత్సవ సోమవారము ఘనంగా నిర్వహించారు. ఉదయం ఏడు గంటలకు శ్రీ మారెమ్మ దేవతకు అభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మ వారికి ప్రత్యేక పూలతో అలంకారము చేసి భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు తర్వాత మహా మంగళహారతి నిర్వహించారు. మధ్యాహ్నం ఒక గంట నుండి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలోభక్తులు పాల్గొని శ్రీ జగజ్జనని మారెమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగాణం కిటికీటలాడింది.

## బూదిగుమ్మ శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ హనుమంత రాయ స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బూదుగుమ్మ శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ హనుమంతరాయ స్వామి, ఆలయంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి అక్కిరెడ్డి ఆధ్వర్యంలో ఈవో బాబు, ఎర్రిస్వామి, ఆలయ అర్చకులు జ్ఞానేశ్వర్, వాసుదేవ శర్మ గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. శ్రీ హను మంత రాయ స్వామి దేవస్థానము నందు హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.517 13-00 (యాభై ఒక్క వేల ఏడు వందల పదమూడు రూపాయలు) ఆదాయము వచ్చింది. అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.32421-00 (ముప్పై రెండు వేల నాలుగు వందల ఇరవై ఒక్క రూపాయలు) ఆదాయం వచ్చినట్లు దేవాలయ ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు.

## "మూడో రోజు కొనసాగిన డాక్టర్ల ధర్నా

### జీవో నెంబర్ 85ను రద్దు పరచి న్యాయం చేయాలి

### ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డిమాండ్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం విడుదల చేసిన జి ఓ 85



ని రద్దు చేయాలనీ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు గత కొద్దీ రోజులుగా తమ విధులను బహిష్కరించి తమకు వ్యతిరేకంగా ఉన్న జిఓ నంబర్ 85 ని రద్దు పరచాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ధర్నాలో జిల్లాలోని 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న 110 మంది ప్రభుత్వ వైద్యులు పాల్గొన్నారు మరియు ఇతర సమస్యలైనటు వంటి టైం బాండ్ ట్రైబల్ మరియు ప్రమోషన్లు , ట్రైబల్ మరియు ఎఫ్ డి పి అలవెన్స్ కొరకు మరియు 2020 బ్యాచ్ నోషనల్ ఇంక్రిమెంట్ కొరకు జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రం నందు తమ నిరసనను శాంతియుతంగా వ్యక్తపరిచారు. ఈ నిరసన కార్యక్రమానికి వైద్య శాఖ వివిధ సంఘాలు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్స్ అసోసియేషన్. జిల్లా అధ్యక్షులు డా.శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ డా నారాయణస్వామి, డా.రాజేష్, డా.మనోజ్, డా.మహేంద్ర, డా.శంకర్ నాయక్, డా.లోకేష్ పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు ఒప్పుకునే వరకు చేస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు పలు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 24 (మంగళ వారం) నుండి గుంతకల్లు మండలంలో రైతుల అభివృద్ధి, సంక్షేమం లాభసాటి వ్యవసాయం కోసం ప్రభుత్వం పొలం పిలుస్తోంది అను శీర్షిక కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్న తరుణంలో గుంతకల్లు మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని గుంతకల్లు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి తెలియచేశారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయ అనుబంద శాఖలు క్షేత్ర స్థాయిలో రైతులకు అవసరం అయిన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్దతులపై అవగాహన పెంపోందించబడును. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలని మనవి. 24న అనగా రేపు ఉదయం దంచేర్ల, మధ్యాహ్నము పాత కొత్త చెరువులో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరుగునన్నారు.

## కూలితే ప్రమాదమే... విద్యుత్తు స్తంభం తొలగించండి





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణములోని కొండప్ప భావి కాలనీలో ఇనుప విద్యుత్ స్తంభం తుప్పు పట్టి కూలెందుకు సిద్ధంగా ఉందని కాలనీవాసులు వాపోయారు. ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించి స్తంభం తొలగించే విధంగా సత్వర చర్యలు చేపట్టాలని కాలనీవాసులు ఎం. రఫీ, హరి, జయమ్మ తదితరులు తహశీల్దార్ ఎం మహబూబ్ బాషాను కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో బాగంగా సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంబంధిత వినతిపత్రాన్ని కాలనీవాసులు ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణములోని 19 వ వార్డు కొండప్ప బావి వెనక లైనులో ఉన్న ఇనుప విద్యుత్ స్తంభం కింది భాగం పూర్తిగా తుప్పు పట్టి కూలిపోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. దీనికి తోడు విద్యుత్ స్తంభం కింది భాగం చుట్టూ ఉన్న సిమెంటు రోడ్డు కు నెర్రెలు ఏర్పడడంతో శిథిలావస్థలో ఉన్న స్తంభం ఎప్పుడు ఒరిగి పోయి ఇలాంటి ప్రమాదం జరుగుతుందోనని అక్కడ కాలనీవాసులు బిక్కు బిక్కుమంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించి వీలైనంత త్వరలో ఇనుప విద్యుత్ స్తంభం తొలగించి అక్కడ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని తహశీల్దార్‌కు కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. స్తంభం తొలగించే విధంగా విద్యుత్ అధికారుల ద్వారా సత్వర చర్యలు చేపడతామని తహశీల్దార్ ఎం. మహబూబ్ బాషా వారికి హామీ ఇచ్చారు.

## దంపతులను కబళించిన రోడ్డు ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి

హృదయ విదారకమైన సంఘటన సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. అబ్బే దొడ్డి గ్రామా నికి చెందిన దంపతులకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. కుమారుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగి కాగా బెంగుళూరులో ఉంటున్నాడు. తన ముగ్గురు కుమార్తెలు నగరంలోని చిన్మయ నగర్ లో ఉండడంతో వారి వద్దకు నెలలో ఒకటి రెండు సార్లు వచ్చి వెళ్లడం వారికి ఆనవాయితీగా మారింది. తమ కుమార్తెలను చూసుకునేందుకు ఆదివారం నగరానికి చేరుకున్నారు. వారితో సంతోషంగా గడిపి సోమవారం ఉదయం వారితో కలిసి టిఫిన్ చేసిన తరువాత తిరిగి తమ సొంత గ్రామానికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరారు. జాతీయ రహదారిలోని నేషనల్ పార్క్ సమీపంలో టమోటాల లోడుతో వెళ్తున్న ఐచర్ వాహనం జాతీయ రహదారిలోని స్పీడ్ బ్రేకర్ ను గమనించని ఐచర్ డ్రైవర్ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో ఐచర్ వాహనం అదుపుతప్పి పక్కనే ద్విచక్ర వాహనంలో వెళుతున్న దంపతులపై పడింది. దీంతో టమాటాల లోడుతో ఉన్న ఐచర్ వాహనం మీద పడడంతో ఒక్కసారిగా ఆ దంపతులు చిద్రమై అక్కడికక్కడే మృతి చెందారు. తొలుత కేవలం ఐచర్ వాహనం బోల్తా పడిందని స్థానికులు గుర్తించారు. అక్కడికి పెద్ద సంఖ్యలో చేరుకున్న స్థానికులు ట్రాఫిక్ పోలీసులు జెసిబి సహాయంతో ఐచర్ వాహనాన్ని రోడ్డుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా



తొలగించేందుకు సహాయక చర్యలు వేగవంతంగా చేస్తున్న నేపథ్యంలో టమోటాల మధ్యలో ద్విచక్ర వాహన ంలో ప్రయాణిస్తున్న దంపతుల మృతదేహాలు బయటపడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనానికి సంబంధించిన నంబర్ ప్లేట్ ఆధారంగా వారు గుత్తి మండలంలోని అబ్బే దొడ్డి గ్రామానికి చెందినవారుగా తొలుత గుర్తించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు బంధువులకు సమాచారాన్ని అందించి వారి గురించి విచారణ చేశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించగా అక్కడికి చేరుకున్న వారి కుటుంబ సభ్యులు మృతి చెందింది హనుమంత రెడ్డి రంగమ్మ దంపతులేనని నిర్ధారించారు. దీంతో వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. వారి రోదనలతో ఆసుపత్రి ప్రాంగణం నిండిపోయింది. ఏళ్ల తరబడిగా అనంతపురం నుంచి అబ్బే దొడ్డికి వెళ్లే దంపతులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులు తమకు ఎవరు దిక్కు అంటూ తీవ్ర ఆవేదనతో కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## వంద రోజులు తెదేపా పాలనలో... అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన

### రాయంపల్లిలో తెదేపా ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం'

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం వంద రోజుల పాలనలో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదలకు సంక్షేమ పథకాలను దగ్గర చేయడమే కాకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తున్నారని తెదేపా అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రేగాటి నాగరాజు అన్నారు. మండలంలోని రాయింపల్లి గ్రామంలో సోమవారం తెదేపా ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలో ఇంటింటిని సందర్శించి చంద్రబాబు పాలన గురించి గ్రామస్తులకు వివరించారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు ప్రతి నెల ఒకటో తేదీ రూ.4వేల పింఛను అర్హులకు అందిస్తున్నట్లు గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో నే ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి అవకాశం కల్పించిన ట్లు తెలిపారు. అంతేకాకుండా రాబోయే ఐదేళ్ల పాలనలో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నారని, చంద్రబాబు టైటిలింగ్ యాక్ట్ రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించినట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 175 అన్నా క్యాంటీన్లు ప్రారంభించి రూ 5 తో పేదల కడుపు నింపి వారి ఆకలి తీరుస్తున్నట్లు వివరించారు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం ఆర్థికంగా చితికిపోయిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో నేర్పుతో రాష్ట్రాన్ని చక్కదిద్దే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. త్వరలో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనున్నట్లు నాయకులు రేగాటి నాగరాజు ప్రజల్లో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సత్యప్ప, నరసింహులు, వెంకటేష్, ఓబుల రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, విఆర్ఓ భాస్కర్, సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ విశ్వనాథ్, డిజిటల్ సహాయకులు సాగర్, ఏఎన్ఎం సలీమా, మహిళా పోలీస్ పక్రుణ్ణి తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆశీస్సులతో.. వంద రోజుల్లో మెరుగైన పాలన

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో మెరుగైన పాలన అందిస్తున్నారని తెదేపా మాజీ ఎంపీపీ సుంకర రత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెన్న అన్నారు. మండలంలోని ఆమిద్యాల గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా తెదేపా ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్ డి ఏ పాలన విధానాలను ప్రజలకు వివరించారు. వంద రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. బీసీలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి శాసనసభలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం పంపినట్లు తెలిపారు. రైతులను పరోక్షంగా ఆదుకునేందుకు గోకులం షెడ్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు, ప్రభుత్వ ఉద్యోగులకు సైతం నెలలో మొదటి రోజే వారికి జీతాలు జమ చేస్తున్నట్లు తెలిపారు. వైకాపాలనలో అభివృద్ధిని గాలికి వదిలేసారని, సంక్షేమ పథకాల ముసుగులో రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించినట్లు విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రవ్యాప్తంగా రోడ్డు మరమ్మత్తు పనులు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. వైయస్ జగన్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగించాలని, గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చినట్లు మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం నేతృత్వంలో చంద్రబాబు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో అమలు చేస్తున్నారని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులు ఆనంద్, సూరి, నారాయణస్వామి, సురేష్, విజయ్, పంచాయతీ కార్యదర్శి కె. మహబూబ్ బాషా సచివాలయ సిబ్బంది ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరికృష్ణ, వెల్ఫేర్ అసిస్టెంట్లు భార్గవి, జనార్ధన్, డిజిటల్ అసిస్టెంట్ నూర్ మొహమ్మద్, గ్రామ సర్వేయర్ భాస్కర్, వెటర్నరీ వేణు, మహిళా పోలీసులు పద్మావతి, లక్ష్మి, ఉద్యాన శాఖ సహాయకురాలు మీనాక్షి, ఏఎన్ఎమ్ లు కోమల, చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## దులీప్ ట్రోఫీ టోర్నమెంటు
# నిర్వహణ విజయవంతం..

**- ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను సన్మానించిన ఎల్.ఆర్.జీ స్కూల్ పూర్వ విద్యార్థులు...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయిలో మూడు వారాల పాటు దులీప్ ట్రోఫీ టోర్నమెంటు విజయవంతంగా నిర్వహించినందుకు ఆర్డీటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను తాను చదువుకున్న ఎల్.ఆర్.జీ స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం నేతలు సోమవారం ఉదయం ఘనంగా సన్మానించారు. వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ లోని అనంతపురం జిల్లా లో స్పోర్ట్స్ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేస్తున్న మాంచో ఫెర్రర్ ను ఈ సందర్భంగా వారు అభినందించారు. ప్రాం తంలోని పేదరికం నిర్మూలన కొరకు తాగునీటి మరియు విద్యా సౌకర్యాలను ఏర్పాటు కోసం కృషి చేయడంలో ఆర్డిటి సంస్థ ముందంజలో ఉన్నదని గుర్తు చేశారు. త్వరలో



మహిళల అంతర్జాతీయ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించే అవకాశం ఆర్డీటీ స్పోర్ట్స్ విలేజ్ కు రానున్నదని ఈ సందర్భంగా మాంచో ఫెర్రర్ వారికి తెలిపారు. ఎల్.ఆర్.జీ పూర్వ విద్యార్థుల సంఘం నాయకు రాలు వసుంధర, పూర్వ విద్యార్థులైన బిజెపి రాష్ట్ర నాయకులు లలిత్ కుమార్, టీచర్ సునీత, సినీ యాక్టర్, షార్ట్ ఫిలిం మేకర్ రంజిత్, ఫైనాన్షి యర్, లక్ష్మీప్రసాద్, హర్షద్ జైన్, వి. ఎం. రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదంలో జంతువుల అవశేషాలు దుర్మార్గపు చర్య..

**జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వం తిరుమల పవిత్రత దెబ్బతీయడమే కాకుండా అఖిలాం డకోటి బ్రహ్మాం డ నాయకుడు లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వల్ల జంతువుల అవశేషాలు కలవడం దుర్మార్గపు చర్య అని జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ ( స్వామి) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కమిషన్ల కోసం తక్కువ ధరకు నెయ్యిని కొనుగోలు చేసి లడ్డు ప్రసాదాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారికి జరిగిన ఈ అపరాధానికి బాధ్యులైన వైసిపి నేతలు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఒక్క ఛాన్స్ అని అవకాశం ఇస్తే సాక్షాత్తు కలియుగ దైవం పైనే జగన్మోహన్ రెడ్డి చెయ్యి పెట్టారని దుయ్యబట్టారు. జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ దాష్టికాన్ని ఖండిస్తూ పశ్చాత్తాప దీక్ష చేపట్టడం తిరుమల శ్రీవారిపట్ల ఆయనకున్న నిబద్ధతను చాటిందని విశ్వనాథ్ అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు
# వేగంగా పరిష్కారం చూపించాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు అర్జీల పరిష్కారానికి సమయం కేటాయించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించా లని జిల్లా కలెక్టర్ సూచించారు.అనంతరం వ్యవసా య శాఖ మరియు అనుబంధ రంగాల ఆధ్వర్యంలో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంకు సంబంధించిన పొలం పిలుస్తోంది పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. తదనంతరం మీ విజన్ – మా మిషన్ : కలిసికట్టుగా ఆంధ్రప్రదేశ్ ను పునర్నిర్మిద్దాం అంటూ రూపొందించిన స్వర్ణాంధ్ర – 2047 పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, సిపిఓ అశోక్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఫిర్యాదులను వేగవంతంగా పరిష్కరించండి

▸▸ మొదటి పేజీ తరువాయి

సంబంధించిన పోలీసు అధికారులకు ఫోన్లో తెలియజేశారు. మొదట నడవ లేని వృద్ధులు, మహిళల సమస్యలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని మహిళ లు అన్యాయం జరిగినట్లు పోలీస్ స్టేషన్లకు వస్తే వెంటనే స్పందించి ఆ సమస్యపై విచారణ జరిపి తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని తెలియజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులను సత్వర నాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ వి.రత్న తెలిపారు. కుటుంబ కలహాలు, మహిళా సమస్యలు, సైబర్ నేరాలు, భూసమస్యలు, ఆన్లైన్ మోసాలు తదితర వంటి సమస్యలపై ఎస్పీకి ఫిర్యాదులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు, అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏఆర్డి.ఎస్.పి విజయ్ కుమార్, లీగల్అడ్వైజర్సాయినాథ్రెడ్డి, డిసిఆర్బి సిఐశ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని బాల్య వివాహాలను అరికట్టాలని ప్రత్యేక సమావేశాన్ని సోమవారం రాణి నగర్ 4 అంగన్వాడి కేంద్రం పరిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ సుమతి సిఆర్పిల మహిళా ఉమెన్ ప్రొటెక్షన్ దివ్య లు హాజరై బాల్య వివాహాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. పోషణ మాసోత్స వాల కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రత్యేకంగా బాల్యవివాహాల నిరోధానికి చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. బాల్య వివాహాలు చేయడం ద్వారా జరిగే అనర్థాల గురించి వివరిస్తూ వాటికి సంబంధించిన పోస్టర్లను కేంద్రం పరిధిలో అతికించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నీలవేణి, అంగన్వాడీ వర్కర్లు లక్ష్మీ నరసమ్మ, ప్రమీల, సత్యవతి సచివాలయం 3 లో అడ్మిన్ ను సెక్రటరీ అనిల్ కూమార్, టీచర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కమీషనర్‌కు వినతిపత్రం అందజేసిన : ఎఐటియుసి నాయకులు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మున్సిపల్ నందు దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సోమవారం మున్సిపల్ కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మికులకు ఇపిఎఫ్ మరియు ఇఎస్ఐ నెలకొన్న సమస్యలను మున్సిపల్ ఆఫీసు నుండే పరిష్కరించి వారికి రావాల్సిన బెనిఫిట్స్‌లను తెప్పించాలన్నారు. 60సంవత్సరాలు పూర్తియిన కార్మికులు మరియు రిటైర్డ్అయిన ఔట్ సోర్సింగ్ కార్మికులు వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలని, అవుట్ సోర్సింగ్ కార్మికలకు యూనిఫాం, చీరలు, కొబ్బరినూనె, సబ్బులు, పాదరక్షలు ఇవ్వాలని, పర్మినెంట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు సకాలంలో పనిముట్లు ఇవ్వాలని పర్మినెంట్ అవుట్ సోర్సింగ్ కార్మికులకు సకాలంలో పనిముట్లు ఇవ్వాలన్నారు. పై సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఉద్యమానికి శ్రీకారం చూడతామని తెలియజేస్తామన్నారు.

## ఈ ఆసుపత్రిలో పట్టించుకునే వారే లేరా?

**ఆస్పత్రికి వెళ్లాలంటే బంధువులు తప్పనిసరిగా ఉండాల్సిందే!!**





**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లులోనే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులను పట్టించుకునే వారే కరువయ్యారు. ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలంటే వెనుక ఇద్దరు, ముగ్గురు బంధువులు తప్పకుండా ఉండాల్సిందే అన్న తీరుగా మారింది. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సోమవారం ఉదయం 11 గంటల 45 నిమిషాలకు ఒక వ్యక్తి కి కాళ్లు ప్యాక్చర్ కావడంతో తన బంధువులు ఆటోలో తీసుకొని వచ్చారు. ఆటోలో నుంచి లోపలకు వెళ్లేందుకు ఆసుపత్రి సిబ్బంది లేకపోవడంతో రోగికి సంబంధించిన బంధువు చాలాసార్లు లోపలికి వెళ్లి సిబ్బందిని వేడుకున్న ఎవరూ రాలేదు. దాంతో ఆ వ్యక్తిని తన భార్య అతను భుజలపై ఎత్తుకొని లోపలికి వెళ్లారు. అది ముగిసిన 15 నిమిషాలలో మరొక వ్యక్తి కాలు దెబ్బ తినడంతో ఆసుపత్రికి వచ్చారు సిబ్బంది ఎవరు లేకపోవడంతో లోపల ఉన్నటువంటి వీల్ చైరును తీసుకొని వచ్చి తన బంధువే లోపలికి ఎంతో కష్టంతో తీసుకొని వెళ్ళాడు. ఇతర ప్రాంతాలలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అయితే రోగులు ఎవరైనా నడవలేని వారు ఆసుపత్రికి వస్తే అక్కడ సిబ్బంది వారిని తీసుకొని వెళ్లి వైద్యం చేయిస్తారు కానీ ఇక్కడ అలాంటివి జరగడం లేదు. ఇలాంటి నిర్లక్ష్యపు సంఘటనలు గుంతకల్లులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిత్యం ఎన్నో జరుగుతూనే ఉన్నాయి. ఇలాంటి వాటిపై సంబంధిత అధికారులు పట్టించుకోని చర్యలు తీసుకుంటే ఇలాంటి సంఘటనలు మునమందు పునరావృతం కాకుండా ఉంటాయని ప్రజలు కోరుతున్నారు.

## ఎర్రగుడి గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం"

**ఇంటింటికి స్టిక్కర్లు అతికించిన నాయకులు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అధికారులు, గ్రామ నాయకులు సోమవారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనపై ప్రజలకు తెలిపేందుకు అధికారులు గ్రామ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల పాలనపై చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు తదితర విషయాలను ప్రజలకు తెలియజేశారు. అనంతరం ప్రతి ఇంటింటికి 'ఇది మంచి ప్రభుత్వం' అన్న స్టికర్లను అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ శంకర్, శమంతకమణి, టిడిపి నాయకులు దబ్బర లక్ష్మీనారాయణ, మనోహర, ఎర్రి స్వామి, చిరంజీవి, అశోక్, రఘు, ప్రభాకర, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పంటల సాగు, సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగాహన

**నేడు లత్తవరం, షేక్షానిపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగా రైతులకు పంటల సాగు, సస్యరక్షణ చర్యలు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధనకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ అధికారి శుభకర తెలిపారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆదేశాల మేరకు నేటి ( మంగళవారం ) నుంచి మండల వ్యాప్తంగా రైతు పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ అనుబంధ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొంటారని, రైతులు వారు ఎదుర్కొంటున్న సమస్యలను కార్యక్రమంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా ఇప్పటివరకు ఈ కేవైసీ 90 శాతం మాత్రమే పూర్తి అయిందని, మిగిలిన 10 శాతం రైతులు రైతు సేవా కేంద్రాల కు వెళ్లి వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఈ కేవైసీ పూర్తి చేసుకోవాలని కోరారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ అధికారులు, అనుబంధ శాఖల అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలు పాటిస్తూ రైతులు పాడి పంటలలో మేలైన సమృద్ధిని సాధించి రాష్ట్ర ప్రగతిని దేశవ్యాప్తంగా పెంపొందించాలని ఏవో శుభకర్ కోరారు.

## రైతుల సమస్యలు పరిష్కరించి... ప్రభుత్వం వారిని ఆదుకోవాలి : ఏపీ రైతు సంఘం డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్య లను ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి వారిని ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు మధుసూదన్, రంగారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత వినతి పత్రాన్ని ఉరవకొండ తాసిల్దార్ మహబూబ్ బాషా కు అందజేశారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయిందని వ్యవసాయానికి పెట్టుబడులు కొరకు రైతులు బ్యాంకులు, ప్రైవేటు వ్యక్తుల చుట్టూ తిరుగుతున్నట్లు తెలిపారు. రైతుల ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ప్రకటన మేరకు అన్నదాత సుఖీభవ లో భాగంగా రూ.20వేల పెట్టుబడి సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అన్ని రకాల ఎరువులు, పురుగు మందులు రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా రైతులకు సబ్సిడీతో అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, మురళి, రామాంజనేయులు నాయక్, హనుమంత రాయుడు తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

నా పేరు **శాజూరున్నీషా బాను భర్త షానవాజ్ అహమ్మద్, డి.నెం. 4/1757/E, బళ్ళారి రోడ్డు, అనంతపురము.** యావన్మందికి ప్రజలకు తెలియజేయడం ఏమనగా అనంతపురము సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిస్టరయిన మా ఆస్తికి సంబంధించిన 1) డి.నెం. 10848 / 2020 2) డి.నెం. 12071/2010 డాక్యుమెంట్స్ బళ్లారి రోడ్ నందు పోగొట్టుకున్నాను. పై వివరాలతో వున్న డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికినా మాకు తెలియజేయగలరని కోరుచున్నాము.

**సెల్ : 8886779557**




### సర్వేనెంబర్ 159, 160లో..

# రూ.5 కోట్లు పంపకాలు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ వెంచర్ ఏర్పాటు ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా, పాటించాల్సిన కనీస నిబంధనలను కూడా పాతరేసి ప్రశ్నించే వామ, ప్రతిపక్ష నాయకుల నోళ్లను కాసులతో మూసేశారని తెలిసింది. ప్రభుత్వానికి ఈ వెంచర్ ద్వారా పోవాల్సిన రూ.5 కోట్లను ఆయా పార్టీలకు చెందిన దిగువ శ్రేణి నాయకులైన పలువురు పంపకాల్లో వచ్చిన కాటికి సంచులు నింపుకున్న కారణంగానే నేడు ఏ ఒక్కరు ప్రశ్నించడం లేదని పలువురు స్థానికులు బాహాటంగానే చెబుతున్నారు.

**అమ్మా శ్రావణి మీ పేరు చెప్పి..**

ఈ వెంచర్‌కు సంబంధించిన ముఖ్య భాగస్వామి అయిన వ్యక్తి అటువైపు ఎవరూ రాకుండా ఉండేందుకు పలువురికి భారీగానే ముడుపులు అందజేశారని తెలిసింది. అయితే అందుకున్న వారంతా కూడా నియోజవర్గ ముఖ్య ప్రజా ప్రతినిధి అయిన, ప్రజల మనిషి బండారు శ్రావణి శ్రీ అటువైపు రాకుండా చేస్తామని , ఏకంగా ఆమె పేరును ఈ వెంచర్ విషయంలో విరివిగా వాడుకొని మరి జేబులు నింపుకున్నారని తెలిసింది. మరి ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధి ఏ మేరకు స్పందిస్తారో వేచి చూడాలి. ఇదిలా ఉంటే గతంలో అక్కడ అహుడా అధికారులు ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డును తొలగించిన విషయాన్ని 'మేజర్ న్యూస్' మళ్లీ ఆ శాఖ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. వారు సైతం ఈ విషయంలో సీరియస్ గా ఉన్నారు. ప్రధాన రోడ్డులోనే ఇంత భారీ వెంచర్ ఏర్పాటు అవుతున్నా స్థానిక పంచాయతీ కార్యదర్శి మౌనంగా ఉండడం పై కూడా పలు అవినీతి ఆరోపణలు వినిపించాయి. ఈ విషయాన్ని కూడా 'మేజర్ న్యూస్' జిల్లా పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్ళింది. మొత్తంగా ఈ వ్యవహారంలో ప్రభుత్వానికి జరుగుతున్న రూ. కోట్లలో నష్టాన్ని జిల్లా కలెక్టర్‌కు కథనాల రూపంలో తెలియజేయడంతో ఆయన సైతం తప్పకుండా విచారణకు ఆదేశించి ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా వ్యవహరించిన వారందరిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని 'మేజర్ న్యూస్' ప్రచురిస్తున్న కథనాలపై స్పందించారు.

### సాగు నీరు విడుదల చేసి

# మాట నిలబెట్టుకున్నా..

### ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** సోమవారం మండలం పరిధిలోని పెనకచెర్ల డ్యాం నుండి మిడ్ పెన్నార్ సౌత్ కెనాల్ కు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, దిసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి ఆలమ నర్స నాయుడు నాయుడు, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ నీటిని విడుదల చేసి అనంతరం గంగమ్మకు చీరను సమర్పించి పూజలు నిర్వహించారు.

అనంతరం ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ ...గత 2 నెలల నుండి ఇర్రిగేషన్ అధికారులతో నియోజవర్గ నీటి సమస్యల మీద అనేక సమావేశాలు నిర్వహించి,ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన నీటి పారుదల సమావేశంలో నియోజకవర్గ నీటి సమస్యలను మంత్రి పయ్యావుల కేశవ్ మరియు మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లి,కేటాయించిన తేదికంటే 10 రోజులు ముందే నీటి విడుదల చేసి ఇచ్చిన హామీని నెరవేర్చి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మాటను నిలబెట్టుకుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

గత ప్రభుత్వ హయాంలో ఆన్ అండ్ ఆఫ్ లో నీటి పారుదల ఉండేది, కూటమి ప్రభుత్వ హయాంలో 130 రోజులు ఒకే విధంగా నీటి సరఫరా ఉంటుందని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు.యువగలం పాదయాత్ర ఇదే గార్లదిన్నె మండలంలో జరిగినప్పుడు యువ నాయకుడు నారా లోకేష్ కి మిడ్ పెన్నర్ డ్యాం సమస్యలు కూడా తీసుకువెళ్ళం, అయన ఇవన్నీ దృష్టిలో ఉంచుకొని శింగనమల నియోజకవర్గానికి త్వరగా నీటిని విడుదల చేయడానికి తోడ్పడ్డారని తెలిపారు.విడుదల చేసిన నీరు నియోకవర్గంలోని దక్షిణ ఆయకట్టు కాలువ కింద దాదాపు 33,700 ఎకరాల లో పంటల సాగుకు తోడ్పాడుతుందని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు.గత ప్రభుత్వం లో డ్యాం గేట్లు మరమ్మతులు చేయకపోవడంతో 200 క్యూసెక్కుల నీరు వృధాగా పోయిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 10 లక్షల రూపాయల ఖర్చు పెట్టి,గేట్లు మరమ్మతులు చేసి,నీరు విడుదల చేసామని ఎమ్మెల్యే శ్రావణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి గాండ్ల విశాలాక్షి , హెచ్ ఎల్ సి డి ఈ చంద్రశేఖర్ , తాసిల్దార్ ఈరమ్మ, ఎంపీడీవో విజయభాస్కర్, గేట్ కృష్ణారెడ్డి, మండల కన్వీనర్ బోలె పాండు, చల్లా నాగరాజ, బాలకృష్ణ, ఇల్లూరు రామాంజనేయులు, సుంకా సామల మధు తదితరులు పాల్గొన్నారు.

# వదల బొమ్మాళి వదల..

▸▸ మొదటి పేజీ తరువాయి



మార్వాడీలు ప్రారంభానికి సిద్ధం చేస్తున్న మొబైల్ షాప్‌లు

చెప్పుకోండి అంటూ నూతన షాపులను ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే సగానికి పైగా కమలానగర్ లో వ్యాపించిన మార్వాడీలు పూర్తిగా తమ తమ కబంధ హస్తాల్లోకి తీసుకునేందుకు ఎత్తుగడ వేస్తున్నారు. కమలానగర్ ఇల్లు లేదా షాపుల యజమానులకు రెట్టింపు అడ్వాన్సులు, నాలుగింతలు షాపు అద్దెలు చెల్లిస్తామని ఆశ చూపెట్టి ఇప్పటికే ఎంతోమంది వ్యాపారులను రోడ్లపాలు చేశారు. ఇప్పుడు మరోసారి స్థానిక మొబైల్ వ్యాపారులను వీధులపాలు చేసేందుకు పన్నాగం పన్నారు. దాదాపు 600 మంది స్థానిక వ్యాపారులు, వారి కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. మార్వాడీల ఆగడాలకు విసిగి వేశారిన స్థానిక వ్యాపారులు గత బుధవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి తమ నిరసన తెలిపారు. మార్వాడీలపై కఠిన చర్యలు తీసుకోవాలని గో బ్యాక్ మార్వాడి నినాదాలతో హోరెత్తించారు. తాజాగా సోమవారం 600 కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా కలెక్టరేట్ ఎదుట స్థానిక మొబైల్ వ్యాపారులు వాపోయారు. జీఎస్టీ


మాట తప్పుతున్న మార్వాడీలు..


మొబైల్ రంగంలో మార్వాడీల మాయాజాలం
స్థానిక వ్యాపారులే టార్గెట్‌గా వ్యవహారం..
కమలానగర్ షాపుల యజమానులకు అధిక అడ్వాన్సులు అద్దెలు ఎర..

ఎగవేత గురించి కూడా వారు కలెక్టర్ గ్రీవెన్స్ లో అధికారుల వద్ద ప్రస్తావించారు. తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తూ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఏదేమైనా **ఏకుగా వచ్చి మేకుగా మారిన మార్వాడీల** విషయంలో అధికారులు కఠినంగా వ్యవహరించడంతో పాటు స్థానిక ప్రజలు కూడా జాగృతం కాకపోతే భవిష్యత్తులో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు దక్కకుండా పోతాయని అనంత పెద్దలు అంటున్నారు. చూడాలి మరి స్థానిక వ్యాపారులకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో..?

# ఔను..! ఆ ఇద్దరు ఇరుకున పడ్డారు..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

**విద్యుత్ కళాభారతి టెండర్ పై చర్చ జరిగినా..**

**అవకతవక రుణాల మంజూరు పై రగడకు ఆస్కారం..**

**సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది..**


INVITATION
THE ANANTAPUR DISTRICT ELECTRICITY EMPLOYEES CO-OPERATIVE CREDIT SOCIETY LTD.,
O.NO. 1476, ANANTHAPURAMU.
GENERAL BODY MEETING
The General Body Meeting of the society will be held at Vidyuth Kalabharathi Function Hall Gooty Road, Ananthapuramu. on 25-09-2024 Wednesday at 10.00 a.m.
Presiding over by :
Sri B.M. GANDHI REDDY, B.E., Superintending Engineer, Rtd. A.P. Transco. (Founder and First President of the Society)
Guests of Honour :
Sri K. SAMPATH KUMAR B.Tech., Superintending Engineer, Operation, APSPDCL, Ananthapuramu.
Sri BALAJI VENKATESH M.Com., Senior Accounts Officer, Operation, APSPDCL, Ananthapuramu.
We request the honour of your valuable presence on the occasion
Sri G.T. SREENIVASULU - President
Sri D. RAGHAVENDRA HARSHA - Secretary
DIRECTORS :
Sri. J. Siva Sankar Reddy, Sri. C.K. Nagendra, Sri. U. Narayana Swamy, Sri. P. Narasimhulu, Sri. V. Venkatesulu, Sri. M. Parameshwara, Sri. I. Manjunatha Reddy, Sri. S. Nooruddin Ahammed, Sri. B. Ramesh Naik

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం విద్యుత్ ఉద్యోగుల కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 25న స్థానిక విద్యుత్ కళాభారతిలో నిర్వహించనున్నారు. అయితే సహజంగా సర్వసభ్య సమావేశాలను సభ్యులందరూ హాజరయ్యేందుకు అవకాశం ఉండే విధంగా సెలవు రోజుల్లో నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇందుకు విరుద్ధంగా వర్కింగ్ డే రోజున విద్యుత్ ఉద్యోగుల కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించడం పట్ల విద్యుత్ ఉద్యోగుల్లో భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వం లో విద్యుత్ కళాభారతి ఫంక్షన్ హాల్ మేనేజర్, విద్యుత్ క్రెడిట్ సొసైటీ పాలకవర్గం అధ్యక్షులు

**అజెండా అంశాలు... వాడీ వేడి చర్చ జరిగే అవకాశం..**

2023-2024 సంవత్సరము ఆడిట్ రిపోర్ట్ సభ్యుల ఆమోదం కోరుట.

2023-2024సంవత్సరము ఆర్జిత లాభము నుండి సంఘం సభ్యులకు డివిడెండు చెల్లించేందుకు ఆమోదము కోరుట.

గతములో లాగానే సంఘ సభ్యులకు చెల్లించు డివిడెండు, వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడునని తెలుపడమైనది.

ఈ అజెండా అంశాలపై ప్రధానంగా జరగనున్న సర్వసభ్య సమావేశాన్ని కావాలనే సెలవు రోజులో కాకుండా వర్కింగ్ డే రోజు నిర్వహిస్తున్నారు. సెలవ రోజులో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే అత్యధిక మంది సభ్యులు హాజరు కావడం వల్ల జరిగిన అవకతవకలపై రగడ జరిగే అవకాశం ఉందన్న ఉద్దేశంతోనే సమావేశాన్ని వర్కింగ్ డే లో నిర్వహిస్తున్నారని సభ్యులు బాహాటంగా చెబుతుండడం గమనార్హం.




అవినీతి చక్రం తిప్పారని పలు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 3,500 మంది సభ్యులు ఉన్న ఈ సొసైటీ లో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తే వారి అవినీతిని ఎండగట్టే అవకాశం ఉంటుందని అందరూ భావించారు. ఇప్పటికే అవకతవక రుణాల మంజూరు పై లోలోన వ్యతిరేకత ఉన్న నేపథ్యంలో రగడ జరిగే అవకాశం కూడా లేకపోలేదు. ఇదే క్రమంలో "నేటి దినపత్రిక సూర్య" లో విద్యుత్ సొసైటీలో జరిగిన అక్రమాలు.. విద్యుత్ కళాభారతి ఫంక్షన్ హాల్ లో చోటుచేసుకున్న అవకతవకలపై వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. వైసిపి ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని సొసైటీ సభ్యులను భయాందోళనకు గురిచేసిన **ఆ ఇద్దరు ఇప్పుడు ఇరుకున పడ్డారు.**

**సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది..**

సమాధానం చెప్పవలసిన సమయం ఆసన్నమైంది. ఓవైపు ప్రభుత్వం మారడం... మరోవైపు పాలకవర్గంలోని అధ్యక్షుడు, కొందరు డైరెక్టర్ల పై సభ్యుల్లో వ్యతిరేకత ఉండడం.. అవినీతి మరకలు వారికి అంటుకోవడంతో పాటు పత్రికలో కథనాలు రావడం తో కావాలనే దాటవేసేందుకు.. కోరం లేని కారణంగా తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశాన్ని ముగించేందుకు వర్కింగ్ డే రోజున నిర్వహణకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సొసైటీలోని పలువురు సభ్యులు బాహాటంగానే చెబుతున్నారు.

**విద్యుత్ కళాభారతి మేనేజర్ పై చర్చ జరిగేనా..?**

గత 20 సంవత్సరాలుగా విద్యుత్ కళాభారతి మేనేజర్ గా ఉన్న వైసిపి నాయకుడు పలు అక్రమాలు, అవకతవకలకు పాల్పడినట్లు సొసైటీ సభ్యుల్లో ఆగ్రహ జ్వాలలు వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ కళాభారతికి టెండర్ వేయడం ద్వారా ఏడాదికి కనీసం రూ. 80 లక్షలకు పైగా ఆదాయం వస్తుందని సభ్యులు అభిప్రాయపడుతున్నారు. మరి ఈ విషయంపై కూడా చర్చ జరిగేనా.. సొంత జాగీర్గా విద్యుత్ కళాభారతిని చెరబట్టిన మేనేజర్ మార్పు ఉంటుందా.. అని పలువురు సభ్యులు బాహాటంగానే చర్చించుకుంటూ ఉండటం గమనార్హం.

**సమావేశానికి ఎస్ ఈ హాజరు కావడం లేదు..?**

ఈనెల 25వ తేదీన వర్కింగ్ డే రోజున విద్యుత్ ఉద్యోగుల కోపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశానికి విద్యుత్ శాఖ ఎస్ ఈ సంపత్ కుమార్ ముఖ్యఅతిథిగా ఆహ్వానిస్తూ ఇన్విటేషన్ ముద్రించారు. అయితే ఈ సమావేశానికి హాజరు కావడం లేదని ఎస్ ఈ మౌఖికంగా చెప్పారు. ఆయన ఈ సమావేశానికి హాజరు కాకపోవడానికి కారణాలు స్పష్టంగా తెలియకపోయినప్పటికీ.. ఇప్పటికే అవినీతి ఆరోపణలతో ఉన్న పాలకవర్గ నేతృత్వంలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి హాజరైతే అనవసరమైన మకిలి ఎందుకనుకున్నారో ఏమో అని పలువురు సభ్యులు అభిప్రాయపడుతున్నారు.

# రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20వేలు ఇవ్వాలి

## – తహశీల్దార్‌కు జిల్లా రైతు సంఘం నాయకుల వినతి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కరువు, అకాల వర్షాలతో పంటలు పూర్తిగా నష్టపోయిన అనంతపురము జిల్లా రైతులకు 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్‌ను వెంటనే ప్రకటించాలని, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ. 20,000 వెంటనే జమ చేయాలని అనంతపురము రూరల్ తహశీల్దార్ మోహన్‌కుమర్‌కు ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది జిల్లాలో కరువు బృందం పర్యటించిందని, ప్రభుత్వం కరువులు మండలాలుగా ప్రకటించిన ఇన్సూరెన్స్ నిధులు ఇంత వరకు విడుదల చేయలేదని, వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు.వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్ల బిగింపును విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రాల ద్వారా సబ్సిడితో విత్తనాలు, ఎరువులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండల నాయకులు సుదర్శన్ రెడ్డి ,శ్రీనివాసులు ,గౌస్ పీరా ,ప్రసాద్ కుమార్ ,లోకేష్ ,నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.40వేలు విరాళం

## –అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు చెక్కును అందచేసిన అసోసియేషన్ సభ్యులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : విజయవాడ వరద బాధితుల కోసం అనంతపురము జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.40 వేలు విరాళం ప్రకటించింది. ఈ మేరకు సోమవారం అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌కు ఆయన కార్యాలయం లో పాస్టర్స్ వెల్ఫేర్ అసోషియేషన్ జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నాగరాజు ఆధ్వర్యంలో రూ.40వేలు చెక్కును అందచేశారు. వరదలతో అతకుతలామై విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్న విజయవాడ వరద బాధితుల సహాయం చేయాలని ముందుకువచ్చి విరాళం అందించిన జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు,సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్ వి మనషే, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. రూఫస్ కుమార్, పాస్టర్. జహంగీర్ జాషువా, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# సెలూన్ షాప్ అగ్నికి ఆహుతి

## – రూ.5లక్షల మేర నష్టం

## – ప్రభుత్వం ఆదుకోవాలని నాయి బ్రాహ్మణుడు వేడుకోలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని రుద్రంపేట లో ఉన్న సెలూన్ షాప్ అగ్నికి ఆహుతి అయింది. సోమవారం తెల్లవారుజామున రుద్రంపేట లో ఉన్న టీ స్టాల్ లో జరిగిన గ్యాస్ లీకేజీ కారణంగా మంటలు చెలరేగాయి. చెలరేగిన మంటలు వ్యాప్తి చెంది పక్కనే ఉన్న మంగళ కుళ్లాయప్పకు చెందిన సెలూన్ షాప్ కు అంటుకున్నాయి. దీంతో ఒక్కసారిగా సెలూన్ షాప్ లో మంటలు చెలరేగి షాప్ మొత్తం కాలి బూడిదయింది. గత కొన్ని ఏళ్ల నుంచి సెలూన్ షాప్ నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్న అతను తన జీవన ఆధారం కోల్పోయి తీవ్ర ఇబ్బందుల్లో పడ్డాడు. ఈ ప్రమాదంలో అతను తన మొత్తం పోగొట్టుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశాడు. ఐదు లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని కన్నీరు మున్నీరుగా విలపించాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.



# రాష్ట్ర అభివృద్ధే కూటమి అజెండా : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

## రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం వైపు పరుగులు తీస్తోంది : ఎంపీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే బండారు శ్రావణి అన్నారు. సోమవారం మండలం పరిధిలోని పెనకచెర్ల గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, వెంకట శివుడు యాదవ్, ముంటిమడుగు కేశవరెడ్డి ఆలమరస నాయుడు హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే శ్రావణిశ్రీ ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన పేదలకు అన్ని పథకాలు అందిస్తామని పేర్కొన్నారు. 2 ఏళు ‌్లగా పెన్షన్లు ఇవ్వకుండా గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. పేదల పింఛన్ల పెంపుకు 5 ఏళ్లు తీసుకుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకు గా బాధ్యత గా అధికారంలోకి రాగానే పెంచి, పేదలకు భరోసా ఇచ్చారు.

అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు గురించి త్వరలో ప్రభుత్వం ప్రకటించడం జరుగుతుందని పేర్కొన్నారు. వచ్చి రాగానే 20 లక్షల రూపాయల సీసీ రోడ్లు, మురికి కాలువలు మంజూరు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. పెనకచెర్ల, ఇల్లూరు గ్రామ పంచాయితీ లకు స్వచ్ఛ భారత్ కింద 2 ట్రాక్టర్లు పంపిణీ చేశారు. జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు హెచ్.ఎల్.సి. కెనాల్ ఆధునికీకరణ హామీ ఇచ్చారని తెలిపారు. ఆన్ అండ్ ఆఫ్ లేకుండా 130 రోజులూ కంటిన్యూ నీటి పారుదల పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారు..ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఈరమ్మ , ఎంపీడీవో విజయభాస్కర్, యు వో ఆర్ డి వెంకటలక్ష్మి, ఏవో సోమశేఖర్ , మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి గాంధ్ల విషాలాక్షి ,గేట్ కృష్ణారెడ్డి చల్లా నాగరాజ, పెనకచర్ల సర్పంచ్ బచ్చులన్న ,మండల కన్వీనర్ పాండు, సామల మధు తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పంచాయతీలో అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే దగ్గుపాటి అడుగులు..

## – భైరవ్ నగర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరానికి ధీటుగా అర్బన్ నియోజకవర్గ పరిధిలోని పంచాయతీలను కూడా అభివృద్ధి చేస్తామని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. అనంతపురం రూరల్ పంచాయతీ పరిధిలోని భైరవ నగర్ లో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భైరవ నగర్ లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ వెళుతూ 100 రోజుల్లో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భైరవ నగర్ లో చాలా సమస్యలు ఉన్నట్లు ఎన్నికల ముందు తన దృష్టికి తీసుకొచ్చారని.. వాటన్నింటినీ పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నగరానికి ఆనుకుని ఉన్న ఈ పంచాయతీలను ఆదర్శంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొని రావాలని స్థానిక నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం రూరల్ పంచాయితి సర్పంచ్ ఉదయ్, ఎంపీటీసీ ఆశా జ్యోతి, ఉప సర్పంచ్ సంగిరెడ్డి సుమిత్ర రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జయరాం నాయుడు, బుగ్గయ్య చౌదరి, టీడీపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, పతకమూరి రాంప్రసాద్, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, నాని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్తు అంధకారమే!



అనంతపురం మేజర్ న్యూస్: విద్యార్థులు, యువత యుక్త వయసులో మత్తు పదార్థాలకు బానిసైతే భవిష్యత్తు అంధకారమేనని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మూడవ పట్టణ సిఐ శాంతి లాల్, బీసీ సంక్షేమ శాఖ అనంతపురం డివిజన్ అధికారి సుభాషిని సూచించారు. నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సోమవారం సాయంత్రం పక్కనే ఉన్న బీసీ హాస్టల్ విద్యార్థులకు మత్తు పదార్థాల వినియోగం, అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సీఐ, బిసి సంక్షేమ శాఖ డివిజన్ అధికారిని హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... జీవితంలో విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఇలాంటి విద్యార్థి దశలో మత్తు పదార్థాలకు బానిసైతే జీవితాలు నాశనం అవుతాయన్నారు. చెడు వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండి, బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. గొడవలకు దూరంగా ఉండాలన్నారు. ఏబిసిడబ్ల్యూఓ మాట్లాడుతూ... తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చే దిశగా ముందుకు వెళ్లాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, లేకపోతే జీవితం నాశనం అవుతుందన్నారు. ఒకసారి కేసు నమోదు అయితే భవిష్యత్తు దెబ్బతింటుందన్నారు. సెల్ ఫోన్ల కు దూరంగా ఉండి, చదువు పైన దృష్టి పెట్టి బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ చట్టాల పైన బాగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, వసతులను సద్వినియోగం చేసుకొని బాగా చదువుకొని గొప్ప ప్రయోజకులు కావాలని సూచించారు. జూనియర్ కళాశాల అధ్యాపకులు ఫయాజ్, నరసింహులు, వార్డెన్ ఈరన్న, జూనియర్ అసిస్టెంట్ రంజిత్ కూడా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులు సీజ్

పరిగి, మేజర్ న్యూస్ : స్థానిక మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై అంతస్తులో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరిగి మండలంలో అక్రమంగా బాణసంచా నిలువ చేసుకొని అమ్మకాలు జరుపుతున్న పరిగికి చెందిన శివ అనే వ్యక్తి ఇంటిపై రైడ్ చేసి వారి దగ్గర నుంచి సుమారు 3లక్షల ఇరవైవేలు విలువ కలిగిన 35కార్డు బోర్డు బాక్సులు ఎమ్మార్వో హసీనా సుల్తానా సమక్షంలో సీజ్ చేయడం జరిగింది. అదేవిధంగా అతనిపై కేసు నమోదు చేసి కార్డు బోర్డు బాక్సులను గోడెన్ కు తరలించామని పరిగి ఎస్ఐ రంగుడు యాదవ్ తెలిపారు. అనంతరం ఎస్ఐ రంగుడు యాదవ్ మాట్లాడుతూ ఇకపై ఎవరైనా అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచినా, అమ్మినా వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని హెచ్చరించారు.



# ఉచిత బ్యూటీషియన్, పార్లర్ మేనేజ్మెంట్ శిక్షణ ప్రారంభం



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని గొర్రెల పెంపక క్షేత్రం వద్ద ఉన్న త్రిపుర రిసార్ట్ నందు త్రిపుర యజమాని బిజెపి సభ్యత్వ నమోదు బాధ్యుడు డాక్టర్ గోపీనాథ్, ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత బ్యూటీషియన్ మరియు పార్లాల్ మేనేజ్మెంట్ పై పది రోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం త్రిపుర రిసార్ట్ నందు బిజెపి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ ప్రారంభించారు. ఈ శిక్షణకు మహిళలు 80మంది వచ్చారని అందరికీ పది రోజులపాటు ఉచిత శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్ కూడా అందజేస్తామని డాక్టర్ గోపీనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిఎం శేఖర్ మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధించుటకు మరియు వారి యొక్క నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ శిక్షణ ద్వారా మహిళలకు తమ ఆదాయాలను రెట్టింపు చేసుకొని జీవన ప్రమాణాలు పెరుగుతాయని ఆయన తెలిపారు, ఈ శిక్షణ ఏర్పాటు చేసిన డాక్టర్ గోపీనాథ్ అభినందించారు. ఈ శిక్షణ ఇవ్వడానికి చెన్నైలో మేకప్ ఆర్టిస్ట్ గా 10 సంవత్సరాల అనుభవం ఉన్న శిక్షకురాలు కరుణ శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామకృష్ణ, రామాంజనేయులు హరీష్, రవి సోమశేఖర్, మధు, బాలగోపాల్, హనుమంతు, ముత్యాలమ్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

### పునఃప్రారంభం

# కానున్న ఆర్టీసీ బస్టాండు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న ఆర్టిసి బస్టాండుకు నూతన శోభతోను ప్రారంభానికి నోచుకుంటుంది. సోమవారం స్వచ్ఛస్తవంలో భాగంగా చాలా సంవత్సరాల నుండి నిర్వహిపోగంగ ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఆవరణమంతా పూర్తిస్థాయిలో జెసిబిల తో క్లీన్ జెసి త్వరలోనే పునరుద్ధరణ చేస్తామని ఆర్ఎం మధుసూదన్, డియం రామసుబ్బయ్య ఆదేశాలతో ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ భాస్కర్ స్వామి ఈ బస్టాండును పునర్ నిర్మాణ పనులు చేపట్టారు, 2003 లో అప్పటి మంత్రి పరిటాల రవీంద్ర ఈ బస్టాండును ప్రారంభించారు. ఐతే ఇదీ నేటికి ప్రయాణికులకు అందుబాటులో రాలేదు. ముఖ్యంగా సోమందేపల్లి మండల కేంద్రంలోని పెద్దమ్మగుడి వద్దే ప్రజలు తమ ప్రయాణాలు మొదలు పెడుతున్నారు. అయితే ఆర్టిసి వారు ఎన్నో సార్లు ఈ బస్టాండును వాడుకలోకి తెచ్చిన ప్రజలు మొగ్గు చూపలేదు. ఈసారి ఖచ్చితంగా ప్రతి బస్సు ఈ బస్టాండులోనే ఆగుతుందని, ప్రతి ప్రయాణికులు ఈ బస్టాండు నుండి తమ ప్రయాణం మొదలు పెట్టాలని, ఇక మీదుట ఈ బస్టాండు ప్రజలకు, ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని ట్రాఫిక్ ఇనిస్పెక్టర్ భాస్కర స్వామి తెలిపారు.

### పారిశుద్ధ్య

# కార్మికులకు వైద్య శిబిరం



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని పారిశుద్ధ్య కార్మికులు వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆస్పత్రి సూపరిండెంట్ మాధవి, బిజెపి ఇంచార్జ్ హరీష్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఎన్ డి ఏ భాగస్వామి పక్షాలైన టిడిపి,జనసేన, బిజెపి కూటమ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో కార్మికులందు పాల్గొని వైద్య సేవలు అందుకున్నారు. దాదాపు 100 మంది కార్మికులు వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ కుమార్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తలపెట్టిన స్వచ్ఛతహి సేవా కార్యక్రమంలో భాగంగా దేశవ్యాప్తంగా పలు కార్యక్రమాలు తలపెట్టామన్నారు. ఇందులో భాగంగా సోమవారం పరిస్థితి కార్మికుల ఆర్థిక పరిశీల దృష్టిలో ఉంచుకొని ఆస్పత్రి సూపరిండెంట్ సహకారంతో వైద్య సేవలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, గుండా పుల్లయ్య, జింక రామాంజనేయులు, జనసేన నాయకులు రాజారెడ్డి, శ్యామ్ వైద్యులు, అనిల్, కిరణ్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఎఈ బాధ్యతలు స్వీకరణ



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల విద్యుత్ ఏఈగా పరమేశ్వరరెడ్డి నూతన బాధ్యతలు స్వీకరించారు. సోమవారం సాయంత్రం మండలంలోని నల్లగొండ్రాయనిపల్లి వద్ద ఉన్న విద్యుత్ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయన్ని ఎఈడి శేషగిరిబాబు, ఎఈ సంజీవప్ప సిబ్బంది పూల మాలలు వేసి స్వాగతం పలికారు. పెనుకొండ నుండి సోమందేపల్లి ఏఈగా పరమేశ్వరరెడ్డి, సోమందేపల్లి నుండి పరిగి ఎఈగా సంజీవప్ప, హిందుపురం డి1 నుండి పెనుకొండ ఎఈగా నారాయణస్వామిలు బదిలీలు అయ్యారు.

### ఇంటి స్థలాలను చూపాలని

# పవర్ లూమ్ కార్మికుల ధర్నా



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా గోరంట్ల మండలంలో పవర్ లుమ్ కార్మికులు ఎన్నోసార్లు ఇండ్ల జగాలు గురించి పోరాటం చేసిన కార్మికుల గురించి పట్టించుకునే అధికారులే లేరని, సోమవారం ఇండ్లజగాల పైన పవర్ లుమ్ కార్మికులు మండల అధికారులును సుట్టి ముట్టి కార్మికులు ధర్నా చేయడం జరిగినది. మండలం ఎమ్మార్వో లేనందువల్ల మండల అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇందులో పాల్గొన్న సభ్యులు కమ్యూనిస్టు నాయకులు శ్రీరాములు, సుధాకర్, మహిళా నాయకురాలు జయ లక్ష్మమ్మ, కళావతి, సుకన్య, గీత, సుశీలమ్మ, సోమందేపల్లి చాంద్‌భాష, కార్మిక అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి వెంకటేష్, సభ్యులు వి బాబు మహేష్ శంకర, మనోహర, సురేష్ బాబు, శేషాద్రి, మేస్త్రి శీనా, శివ శంకర తదితర 50మంది కార్మికులు పాల్గొన్నారు.

## రూ.31లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా రూ.1కోటి72లక్షలు మంజూరు అయిన విషయం తెలిసిందే. అయితే శనివారం పలు అభివృద్ధి పనులకు మంత్రి సవితమ్మ శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల కేంద్రంలోని బాలికల బిసి హస్టల్ కు రూ.31లక్షలు మంజురయ్యాయి. ఈ హస్టల్ కాంపౌండ్ వాల్ పనులు ప్రారంభమయ్యాయి. కాంట్రాక్ట్ డివి ఆంజనేయులు, సోమవారం దగ్గరుండి కాంపౌండ్ వాల్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు మండ్లి హనుమంతు, పందిపర్తి శ్రీనివాసరెడ్డి లు పాల్గోన్నారు.

## క్రీడా సామగ్రి కోసం విరాళం అందజేత



**చెన్నే కొత్తపల్లి,మేజర్ న్యూస్** మండల కేంద్రానికి చెందిన చెన్నకేశవ గౌడ్ కుమారుడు యశ్వంత్ గౌడ్ బర్త్ డే సందర్భంగా పాఠశాల క్రీడా సామాగ్రి కోసం సోమవారం రూ 5000 విరాళం ప్రధానోపాధ్యా యురాలుకి అందజేశారు. తాను చదివిన పాఠశాల విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలన్న ఉద్దేశంతో పూర్వ విద్యార్థి యశ్వంత్ గౌడ్ బర్త్డే సందర్భంగా క్రీడా సామాగ్రి కొనుగోలు కోసం విరాళం అందచేయడం జరిగిందని యశ్వంత్ గౌడ్ తెలిపారు.యశ్వంత్ గౌడ్ కు నన్ను చదివిన పాఠశాల పైన ఉన్న అభిమానానికి ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## లారీ ఢీకొని మహిళ దుర్మరణం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** భార్య భర్తలు ఇద్దరు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా లారీ ఢీకొనడంతో లారీ వెనక చక్రాల కింద పడి భార్య భర్త కళ్ళెదుటే దుర్మరణం పాలైన సంఘటన గోరంట్ల పట్టణంలో చోటు చేసుకుంది. సీఐ బోయ శేఖర్ తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పట్టణంలోని కొలిమి చింతమాను వీధిలో కాపురం ఉంటున్న మల్లికార్జున చిలమత్తూరు గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే భార్యాభర్తలిద్దరూ తన ద్విచక్ర వాహనంలో బస్టాండ్ వైపు వెళుతుండగా గాంధీ సర్కిల్ వద్ద గల ప్రధాన రహదారిలో లారీ బస్టాండ్ వైపు నుండి కమ్మవారిపల్లి వైపు వెళుతూ వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని డ్రైవర్ వైపు ఢీకొనడంతో భర్త మల్లికార్జున ఎడమవైపు పడగా భార్య వేదవతి( 49) కుడివైపు పడడంతో లారీ వెనకవైపు గల చక్రాలు ఆమె మీద వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది.సంఘటన జరిగిన వెంటనే సిఐ బోయ శేఖర్ సిబ్బందితో అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ లేపాక్షి మండలం గొంగటిపల్లి గ్రామానికి చెందిన నవీన్ కుమార్ ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనతో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## రూ.9 లక్షల విలువైన టపాసులు స్వాధీనం



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో అక్రమంగా బాణసంచా నిలువ చేసుకొని అమ్మకాలు జరుపుతున్న ఇద్దరిని సోమవారం ఎస్సై రమేష్ బాబు సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. పై అధికారుల సమాచారం మేరకు వినోద్ రవి అనే ఇద్దరు వ్యక్తుల నుండి దాదాపు తొమ్మిది లక్షల రూపాయలు విలువ కలిగిన బాణసంచాను సీజ్ చేశారు. వారి ఇరువురుపై కేసును నమోదు చేసినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచినా అమ్మినా వారిపై కేసును నమోదు చేసి జైలుకు పంపుతామని ఎస్ ఐ హెచ్చరించారు. జందార్ రామాంజనేయులు, కానిస్టేబుల్ బాబ్జాన్, కానిస్టేబుల్ లోకేష్ నాయక్, కానిస్టేబుల్ హరి తదితరులు పాల్గోన్నారు.

## విషసంస్కృతి మార్చుకో కేతిరెడ్డి..

**-గోనుగుంట్ల భూషణ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఉమ్మడి అనంతపురం జిల్లా**



**తాడిమర్రి మేజర్ న్యూస్:** కేటు రెడ్డి ని ఆగడాలను సాగనివ్వం ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆగడాలను ఇక సాగనివ్వమని ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ అన్నారు. సోమవారం సాయంత్రం ధర్మవరంలోని సబ్ జైలవద్ద కూటమి కార్యకర్తల పైన వెంకటరామిరెడ్డి మరియు ఆయన అనుచరులు దాడి చేయడం సరి కాదన్నారు అధికారం కోల్పోయామన్నా బాధతో కేతిరెడ్డి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని తెలిపారు మీరు మీ కార్యకర్తలు గతంలో చేసిన దందాలు భూకబ్జాలు వసూళ్లకు సంబంధించిన వాటిపైన కేసులు నమోదు చేసి లోపల వేయించే కార్యక్రమం త్వరలోనే జరుగుతుందని అప్పుడిక సబ్ జైల్లోనే ఉందని పేర్కొన్నాడు. నీ ఫ్యాక్షన్ రాజకీయాలు ధర్మవరంలో చేయాలని చూస్తే మేము ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. ధర్మవరంలో కేతిరెడ్డి కబ్జాలు దౌర్జన్యాలు త్వరలోనే వెలికి తీసి ఊసలు లెక్కబెట్టించే రోజులు దగ్గరలో ఉందన్నారు



## ఎస్‌జిఎఫ్ పోటీల్లో బ్లూమూన్ విద్యార్థుల ప్రతిభ

కదిరి, మేజర్ న్యూస్ : ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీ లలో కదిరి పట్టణంలో ఈ పోటీలలో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి నియోజకవర్గ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి తెలిపారు. అండర్ 14 బాలికల కబడ్డీ విభాగంలో విద్యార్థిని ఆర్. జోష్న, పావని, బ్యాట్మెంటన్ లో వర్ష, అండర్ 17 విభాగంలో బి ఎల్ ఎస్ దీక్షిత రెడ్డి, శ్రీజా, మానస , పరుగు పందెంలో పూర్ణిమ, అండర్ 14 200 మీటర్ల పరుగు పందెంలో జోష్న ద్వితీయ స్థానం, చావలేంత్రం లో పూర్ణిమ ద్వితీయ స్థానం నిలిచినట్లు పేర్కొన్నారు. బాలుర విభాగంలో అండర్ 14 లో రేవంత్, భాను ,అండర్ 17 లో ఎల్లేశ్వర, హరిహర , 17 లో సాహిద్ , వినీత్, అండర్ 14 కోకోలో రోహిత్, అండర్ 17 హై జంప్ హరిహర రసం ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే జాబ్ లెన్త్ లో జాషువా ప్రథమ స్థానంలో నిలిచారు. ఎంపిక అయినా విద్యార్థులు జిల్లా రాష్ట్రస్థాయి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించి విద్యా సంస్థకు తల్లిదండ్రులకు కదిరి ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ మంచి శివశంకర్ ఆకాంక్షించారు. విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి ఇంచార్జ్ మాధవరెడ్డి టయామ ఉపాధ్యాయులు రామానుజన్ రెడ్డి, డానియల్, ఉపా ధ్యాయులు అభి నందనలు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని గొడసలపల్లి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బోయ గంగాధర కుటుంబానికి నేనున్నానంటూ వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి మృతుడి కుటుంబానికి రూ. 10000 తన దాతృత్వం చాటుకున్నాడు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబాన్ని సర్పంచ్ రాళ్ల రామలక్ష్మమ్మ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు రాళ్ల తిమ్మారెడ్డి మృతుడికి నివాళులర్పించి, తన సొంత నిధులతో మృతుడు కుటుంబానికి పదివేలు అందించారు. అనంతరం రాళ్ల తిమ్మారెడ్డి మాట్లాడుతూ బోయ గంగాధర్ లేని లోటు కుటుంబానికి తీరని లోటుని, కనుక ఈ సంఘటన తట్టుకునే ధైర్యాన్ని ఆ దేవుడు ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. తన వంతు ఎలాంటి సహాయ, సహకారాలు ఉన్న అండగా ఉంటానని మృతుడు కుటుంబానికి పదివేల ఆర్థిక సాయం అందించారు.

## చేతిపంపు స్థలాన్ని పరిరక్షించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీ గ్రామ పంచాయితీ ముత్యాలమ్మ కాలనీలో ప్రజల స్యాకర్యర్థం ఏర్పాటుచేసిన చేతిపంపును తొలగించి, ఆ స్థలాన్ని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని, చేతిపంపు స్థలాన్ని పరిరక్షించాలని సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు ముత్యాలమ్మ కాలనీకి చెందిన పలువురు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం చేతిపంపు వేయించిందని, తొలగించి ఆ స్థలాన్ని ఆక్రమించుకున్న వారిని అడిగితే బెదిరింపులకు పాల్పడుతున్నారని,న్యాయం చేయాలని ప్రజలు కోరారు.

## ఎయిడ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన



మడకశిర, మేజర్ న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ , ఫోర్డ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక పట్టణంలోని విజయ భారతి కళాశాల వద్ద ఓ యువత మేలుకో అనే నినాదం తో విద్యార్థిని విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ ప్రాజెక్ట్ మేనేజర్ అశ్వత్ నారాయణ మాట్లాడుతూ, హెచ్.ఐ.విఎయిడ్స్ వ్యాధి వ్యాప్తి, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే విషయాలపై ఆయన విద్యార్థిని విద్యార్థులకు వివరించారు., హెచ్.ఐ.విఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపకూడదని,వారిని చిన్న చూపు చూడకుండా సమాజములో కలసి జీవించాలని ఆయన విద్యార్థులకు వివరించారు .అదే విధంగా హెచ్ఐవి ఎయిడ్స్, క్షయ వ్యాధి వ్యాప్తి, హెచ్ ఐ వి చికిత్సగురించి ఆయన విధ్యార్థులకు వివరించారు., హెచ్.ఐ.వి యాక్ట్ 2017 గురించి,హెచ్ఐవి నివారణకు వాడే మందులు, ఏపీ ఎస్ ఏ సి ఎ యాప్ వాడకం,హెచ్ ఐ వి టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఫోర్డ్ ప్రాజెక్టు మేనేజర్ అశ్వత్థ నారాయణ, ఓ అర్ డబ్లు ఎస్ లలిత, నాగేశ్వరి, ప్రిన్సిపాల్ నవీన్ కుమార్, దేవకుమార్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## అభివృద్ధిపనులకు కృషిచేస్తా : డాక్టర్ ముక్తియార్



తనకల్లు, మేజర్ న్యూస్ : ఈ ప్రాంత అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తానని గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్ మెంబర్ డాక్టర్ ముక్తియార్ బాషా తెలిపారు. మండల పరిధిలోని పెద్దపల్లికి చెందిన డాక్టర్ ముక్తి యార్ బాషా అంచ లంచలుగా ఎదుగు తూ నేడు మంచి పదవిలో కొనసాగుతూ తను పుట్టిన ప్రాంతంతో తన వంతు సహాయ సహకారాలు అందించడానికి ముఖ్యంగా యువ తకు ఉపాధి, మహి ళలకు జీవనోపాధి ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు రూపకల్ప నతో పాటు స్థాపన చేపడతామన్నారు. వెనుకబడిన ప్రాంతా లను అభివృద్ధి చేయడంతో పాటు ఇప్పటికే గ్రామంలో అవసరమైన మౌలిక సదుపాయాలతో పాటు ఏ కష్టం వచ్చి నా సహాయం చేయ డానికి ముక్తియార్ భాషా ఉన్నాడనే నమ్మకాన్ని ప్రజల్లో నాటాడు. ఆయన ఎప్పుడైనా గ్రామానికి వచ్చినప్పుడు ఆయన తో సహాయం పొందిన వారితో సహా గ్రామలో నెలకొన్న సమస్యలకు సహాయం కావాల నడం, పేద విద్యార్థు లుకు చదువులు తన వంతు సహకారం అందించడం, గ్రామం లో అనేక మౌలిక వసతు లతోపాటు కనీస సౌకర్యాలు కల్పించినట్లు గ్రామస్తులు తెలుపు తున్నారు. దేశంలోనే అనేక సేవా కార్యక్ర మాలు చేపడుతున్న విశ్వశక్తి సంస్థ గురూజీ రాజ్ కుమార్ నాయు డు, ముక్తీయార్ బాషాతో పాటు గ్రామానికి విచ్చేశారు. త్వరలో విశ్వశక్తి సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలతో సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని గురూజీ తెలిపారు. ఈ మండలం తో పాటు ఇతర మండ లాల్లో కూడా గ్రామా లలో పర్యటనలు చేపట్టి అవసరమైన పనులకు శ్రీకారం చుట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఆయా గ్రామాలలో చేపట్టవలసిన పను లను ఇక్కడ అవస రమైన పరిశ్రమలను తేవడానికి కేంద్ర మం త్రులతో సంప్రదిం పులు జరుగుతున్నాయని త్వరలో ప్రణాళికలు సిద్ధం చేసి మొదలు పెడతామ న్నారు. ప్రతి ఒక్కరికి పని కల్పించి ప్రాంతాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామ న్నారు ముఖ్యంగా రైతులకు చేపట్టవ లసిన కార్యక్రమాలను ప్రభుత్వాల సహకారం తో చేపట్టి ఆదుకుంటామన్నారు.

## పేకాట శిబిరంపై దాడి 9 మంది అరెస్ట్

### - రూ.70,600 నగదు, 3 ద్విచక్ర వాహనాలు స్వాధీనం - సీఐ శ్యామారావు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** పట్నం స్టేషన్ పరిధి లో టీఎన్ పాలెం గ్రామ సమీపానగల అటవీ ప్రాంతంలో నిర్వహి స్తున్న పేకాట శిబిరంపై దాడి చేసి 9 మందిని అరెస్టు చేసి వారి నుండి 70,600 నగదు, మూడు ద్విచక్ర వాహలనా లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ శ్యామారావు తెలిపారు. టీఎన్ పాలెం సమీపాన గల అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున జూదం నిర్వహిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పట్నం ఎస్ఐ నరసింహుడు సిబ్బం దితో కలిసి ఆదివారం రాత్రి పేకాట శిబిరంపై దాడి చేసి జూదం ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి 70,600 నగదు వారు వినియోగించిన మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నా మన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పేకాట, జూదం, కోడిపం దాలు , అక్రమ మద్యం తయారీ, రవాణా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పట్టణాలు గ్రామాలు మారుమూల అటవీ ప్రాంతాలలో ఇటువం టి అసాంఘిక కార్యక లాపాలు నిర్వహి స్తున్నట్లు తెలిసినా ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## 'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్లను ఇళ్లకు అతికించిన సర్పంచ్, నాయకులు



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** నల్లమాడ మేజర్ పంచాయతీ కేంద్రంలో సోమవారం నల్లమల సర్పంచ్ రామమూర్తి భారతి భాయి ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం స్టిక్కర్లను ఇంటింటికి తిరిగి అతికించారు. రాష్ట్రంలో నూతన పర్వతం ఏర్పడి ప్రభుత్వం నూరు రోజుల పాలనలో అమలు చేసిన సంక్షే మ పథకాలు, ఇతర కార్యక్రమాలు వివరించారు. ప్రజలకు సుభిక్షమైన పాలన అందించడంలో ముందుంటున్నా మని అందులో భాగంగానే సోమవారం నాయ కులు, కార్యకర్తలు, అధికారులు పర్య టించి ప్రభుత్వ పథకాలను వివరిం చారు. నూరు రోజులు పాలన ఎలా ఉందని ప్రజల వద్ద నుంచి అడిగి తెలుసు కున్నారు. ఈ మూడు నెలలు ప్రజలకు అన్ని విధాల ప్రభుత్వ సహాయసకారాలు అందిస్తుందని సంతృ ప్తిని వ్యక్తం వ్యక్తం చేశారని నాయకులు ఇది మంచి ప్రభుత్వం గురించి చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టి వంద రోజులు పండుగలాగా చేసు కుంటూ తెలుగుదేశం పార్టీ అమలు చేసిన టువంటి, మెగా డీఎస్సీ, అన్నా క్యాంటీన్, ల్యాండ్ టైటిల్ యాక్ట్,ఒకటవ తారీఖున పింఛను, ఉద్యోగస్తులకు జీతాలు, ఉచిత ఇసుక, విజయవాడ నగరం వరదలలో ఇబ్బందులు పడు తున్న తరుణంలో పది రోజులు పాటు బస్సులో ఉండి నిద్ర ఆహారాలు మాని ప్రజలను ఓ తండ్రిలా కాపాడుకున్నారని చంద్రబాబు నాయుడు పనిచేసిన నాయ కుడని వారు వివరిం చారు. ఈ కార్యక్రమం లో మేజర్ పంచాయ తీ సర్పంచ్ భారతి, పంచాయతి సెక్రటరీ జనార్దన్ రెడ్డి, పంచా యతీ సిబ్బంది , మండల కన్వీనర్ మైలే శంకర్, డాక్ట ర్ బుట్టి నాగభూషణం నాయుడు, మైలే రామచంద్ర, డైరెక్టర్ నరసింహులు, మహేం దర్ నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎం రవికుమార్, ఎం నరసింహులు, కేబీ మంజునాథ రెడ్డి, మణి కుమారి, కె. బయా రెడ్డి,రవీందర్ నాయక్, మైలే హరి, ఎస్ శివారెడ్డి, ఈశ్వరయ్య, సురేం దర్ రెడ్డి, జి. దామో దరచారి, అశోక్ కుమార్ , ప్రభాకర్, అబ్బాస్ ఖాన్, ఎస్ కేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

### - వ్యవసాయాధికారి వెంకటరమణాచారి

**అమడగూరు, మేజర్ న్యూస్:** రైతుల సాగుచేసిన వివిధ పంటలు అధిక దిగుబడి పొందెందుకు ప్రభుత్వం పొలంబడి కార్యక్రమం నిర్వహి స్తుందని మండల వ్యవసాయ అధికారి వెంకటరమచారి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలో రైతు సాగు చేసిన పంటలకు వ్యాధులు ప్రబల కుండా, అధిక దిగుబడి వచ్చేందుకు ప్రభుత్వం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహి స్తుందన్నారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈనెల 24 నుంచి డిసెంబర్ 31 వరకు పొలంబడి పిలుస్తుంది అనే కార్యక్రమం నిర్వ హిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమం ప్రతి వారంలోనూ మంగళ, బుధ వారా లలో పొలంబడి పిలుస్తుంది కార్య క్రమం ఉంటుంద న్నారు. పొలంబడి ముఖ్య ఉద్దేశం రైతుల సాగుచేసిన పంటలకు వ్యాధులు సోకకుండా , పంటలు అధిక దిగుబడి వచ్చేందుకు వ్యవ సాయ సిబ్బంది రైతులకు తగు సూచ నలు చేస్తారని ఆయన తెలిపారు. పొలంబడి కార్యక్రమాన్ని మం డల రైతాంగం సద్వి నియోగం చేసుకో వాలని ఆయన కోరారు.

# ధర్మవరంలో హై టెన్షన్..

- వైసిపి బిజెపి వర్గాల మధ్య తలపించిన యుద్ధభేరి - రోడ్డుకి వాహనం అడ్డుపెట్టి బిజెపి నాయకులపై చేయి చూపిన కేతిరెడ్డి డ్రైవర్
- ఇరువర్గాల మధ్య ఘర్షణ చిలికి చిలికి తీవ్ర రూపం - పలువురికి తీవ్ర గాయాలు
- ఎస్పీ ఆధ్వర్యంలో భారీగా బలగాలు మొహరింపు - కేతిరెడ్డి నిజస్వరూపం బయటపడింది... మంత్రి సత్య కుమార్ యాదవ్





**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరంలో హై టెన్షన్ నెలకొంది. వైసిపి బిజెపి వర్గీయుల మధ్య నెలకొన్న ఘర్షణ చిలికి చిలికి గాలి వానగా మారి భారీ ఎత్తున పోలీసుల బలగాలు మొహరించే పరిస్థితి ఏర్పడింది. ఇందుకు ధర్మవరం సబ్ జైల్ వేదికగా మారింది. వివరాల్లోకి వెళ్తే ధర్మవరం సబ్ జైల్లో ఉన్న బత్తలపల్లి మండలం వెంకటా గారి పల్లి కి చెందిన వైసిపి నాయకులను పరామర్శించడానికి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి సోమవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వెళ్లారు. కేతిరెడ్డి వాహనం సబ్ జైలు లోపలికి వెళ్ళగా వెంట వచ్చిన మరో రెండు వాహనాలు రోడ్డుపైనే ఉంచారు. అదే సమయంలో వెనుక వైపు నుంచి బిజెపికి చెందిన వాహనాలు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వాహనాలు ఉండటంతో సైడ్ తీసుకోవాలని బిజెపి నాయకులు హార్న్ కొట్టారు. వాటిని సిల్లీగా తీసుకున్న కేతిరెడ్డి డ్రైవర్ బిజెపి నాయకుల పై చేయి చూపుతూ అవమానకరంగా చూశారు. దీంతో ఆగ్రహించిన బిజెపి వాహనాల్లో ఉన్న హరీష్, రాజారెడ్డి తదితరులు కేతిరెడ్డి వాహన డ్రైవర్లతో వాదనకు దిగారు. ఈ వాదన చిలికి చిలికి గాలి వానగా మారి ఒకరికొకరు దాడులు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. విషయం తెలుసుకున్న ఎన్ డి ఏ కూటమిలని టిడిపి, జనసేన నాయకులు సైతం బిజెపి నాయకులకు అండగా నిలిచారు. బిజెపి కి చెందిన ఓ కార్యకర్తను వైసిపి వాహన డ్రైవర్ తన వాహనాన్ని స్పీడ్ గా పోనిస్తూ ఆ కార్యకర్తను చంపడానికి ప్రయత్నించారని బిజెపి నాయకులు పేర్కొన్నారు. బిజెపి కార్యకర్తకు కావడంతో ఎన్ డి ఏ కూటమి లోని మూడు పార్టీలు ఏకం కావడంతో పరిస్థితి చేయి దాటింది. మూడు గంటల సమయంలో సబ్ జైల్లోకి వెళ్లిన కేతిరెడ్డి బయటకు రాలేని పరిస్థితి ఏర్పడింది. జిల్లావ్యాప్తంగా ఏ ఎస్ పి పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ ఎత్తున పోలీసు బలగాలు చేరుకొని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. సాయంత్రం 6:30 గంటలకు భారీ బందోబస్తు మధ్య మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని సబ్ జైలు నుంచి స్వగ్రామానికి తరలించారు. దీంతో వివాదం సద్దుమణిగింది.



### కేతిరెడ్డి కాన్వాయ్ డ్రైవర్ తెచ్చిన తంటా...

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కాన్వాయ్ లోని ఓ డ్రైవర్ నిర్లక్ష్యంగా వ్యవహరిచడం వల్లనే పరిస్థితి తీవ్ర రూపం దాల్చిందని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.

### కేతిరెడ్డి బుద్ధి మారలేదు..
### మంత్రి సత్య కుమార్ యాదవ్

మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఓటమితో మైండ్ బ్లాక్ అయ్యి ప్రజలపైకి తమ వాహనాన్ని నడిపి గుద్దుకుంటూ వెళ్లడం విచారకరమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేతిరెడ్డి గతంలో చేసిన తప్పులకు ప్రజలు గుణపాఠం చెప్పిన ఇంకా గుణపాఠం రాలేదన్నారు. కేతిరెడ్డికి జైలు జీవితం గడపాలని కోరిక ఉన్నట్లు ఉందని ఆ కోరికను కూడా తీరుస్తామన్నారు.

### కేతిరెడ్డిని గ్రామ బహిష్కరణ చేయాలి... చిలకం

బిజెపి నాయకులను చంపాలని చూసిన కేతిరెడ్డిని జిల్లా బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. కేతిరెడ్డి ఓడిన ఇంకా రౌడీలను వెంటేసుకొని పట్టణంలో హల్చల్ చేయడం ఏమిటంటూ ఆయన ప్రశ్నిస్తున్నారు. దాడులు దౌర్జన్యాలు హత్య రాజకీయాలు ఎన్డీఏ కూటమి ఒప్పుకోదన్నారు.

### రౌడీలను వెంటేసుకొని దాడులు చేయడమా...
### మహేష్ చౌదరి రాజారెడ్డి

రౌడీ మూకలను వెంటేసుకొని కేతిరెడ్డి దాడులు చేయడం చూస్తుంటే ఎన్డీఏ కూటమిని భయభ్రాంతులను చేయడానికి పథకం రచించారని మహేష్ చౌదరి డోల రాజారెడ్డి లో విమర్శించారు. రౌడీయిజం కేతిరెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి లను వెంటనే జిల్లా బహిష్కరణ చేసి జిల్లాను ప్రశాంతమైన వాతావరణంలో నిలవాలని వారు కోరారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం, కుందుర్పి
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల

## భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలి

### - జాయింట్ కలెక్టర్ శివనారాయణ్ శర్మ



**అనంతపురం మేజర్ న్యూస్ :** జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులను సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికరులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ జాతీయ రహదారులు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్, ఏపీ ట్రాన్స్కో, రైల్వే , ఏపీఐఐసీ, తదితర ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్.హెచ్-544డి, ఎన్.హెచ్ -42, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్, ఏపీ ట్రాన్స్కో, రైల్వే %ం% ఏపీఐఐసీకి సంబంధించిన భూసేకరణ, భూ కేటాయింపు ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలన్నారు. ఆయా ప్రాజెక్టుల కింద భూసేకరణలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. ఆయా శాఖల అధికారుల మధ్య సమన్వయం ఉండాలని, భూసేకరణ సజావుగా నిర్వహించాలని, నివేదికలను సకాలంలో పంపించాలన్నారు. కోర్టు కేసులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు శ్రీనివాసులురెడ్డి, వసంతబాబు, ఆయా మండలాల తహసీల్దార్లు కలెక్టరేట్ జి-సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, నేషనల్ హైవే, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మనందరి కోసం శ్రమించే కార్మికుల ఆరోగ్యం బాగుండాలి

### - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్: మనకోసం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటూ పారిశుద్ధ చర్య చేపడుతున్న మున్సి పల్ కార్మికుల ఆరోగ్యం చేత బాగుండాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రి నందు ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ స్వచ్ఛతలోనే సేవ ఉందన్నారు. రాజకీయ నాయకులు అధికారులతో చెప్పి పనులు చేయిస్తారని తెలిపారు. ఇక్కడికి రావడం వల్ల రెగ్యులర్ గా వైద్యులు సైతం వస్తారని కార్మికులు పట్టించుకుంటారని వివరించారు. కార్మికుల ఆరోగ్యాలు బాగుండాలని అప్పుడే పట్టణమంతా పరిశుభ్రంగా ఉంటుంది అని తెలిపారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులు పట్ల వైద్యులు వారికి మంచి వైద్యం అందించాలని ఆరోగ్యంగా ఉండాలా చూడాలని సూచించారు. నెలలో ఒకసారి కార్మికులందరికీ వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించేలా కమిషనర్ చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమిషనర్ కిరణ్ కుమార్, వైద్యాధి కారిణి విజయలక్ష్మి, కౌన్సిలర్ ఆల్ఫా ముస్తఫా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్ , వైద్యులు, సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

## పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారం చూపండి

### - జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన " ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ( పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రస్సల్ సిస్టం ) కు ప్రజల నుండీ 138 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలనే రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలమూలల నుండీ విచ్చేసిన ప్రజలు స్వేచ్ఛగా పిటీషన్లు అందజేశారు. ఎస్పీ గారు పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడారు. లోతుగా వారి సమస్యలను విని అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. భార్యాభర్తల గొడవలు, కుటుంబ సమస్యలు, రస్తా వివాదాలు, తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి ప్రజల నుండీ పిటీషన్లు స్వీకరించారు.

# 26న జేఆర్ సిల్క్స్ ఫ్యాక్టరీ వద్ద భారీ ధర్నా

-రాష్ట్రవ్యాప్తంగా చేనేత సంఘాల ప్రముఖులు రాక
-ధర్మవరం చేనేత సంఘం
ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల





**ధర్మవరం మేజర్ న్యూస్:** జే ఆర్ సిల్క్స్ యాజమాన్యం అవినీతి అక్రమాలపై నిగ్గు తేల్చడానికి రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మిక సంఘాలు ఏకమయ్యాయి. స్థానికులకు పనులు కల్పించకుండా బిహారీ లచే పనులు చేయించుకోవడంతో పాటు జెట్ మగ్గాలు వేసి స్థానిక మగ్గాల యాజమాన్యాలకు కూడా కంటగింపుగా మారినట్లు తెలుస్తోంది. రాజకీయాలను అడ్డుపెట్టుకొని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న జె ఆర్ సిల్క్స్ యజమాని జింక రామాంజనేయులు పై అమితుమీ తెలుసుకోవడానికి సన్నద్ధమయ్యారు. దాదాపు 200 జెట్ స్పీడ్ మగ్గాలు వేసి చేనేత పరిశ్రమను పూర్తిగా తన ఆధీనంలోకి తీసుకొని ఏకచత్రాధిపత్యం వహించాలన్న దుర్బుద్ధితో చేనేత వ్యవస్థని భ్రష్టు పట్టించడానికి ఏకమవుతున్నారన్న ఆందోళనతో ప్రజా సంఘాలు ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా ఈనెల 26న బత్తలపల్లి మండలం వేల్పుమడుగు ప్రధాన రహదారిపై ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున సబ్సిడీ పొంది 100 కోట్లతో నిర్మించిన ఫ్యాక్టరీ వద్ద ధర్నా చేయడానికి ఈనెల 26న అందుకు వేదికగా నిర్ణయించారు.

**రాష్ట్రవ్యాప్తంగా చేనేత సంఘాలు తరలిరాక...**

జె ఆర్ సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ యాజమాన్యం అవలంబిస్తున్న అవినీతి అక్రమాలను వెలికితీయడానికి రాష్ట్రవ్యాప్తంగా చేనేత సంఘాల ప్రముఖులు తరలివస్తున్నారు. స్థానిక చేనేత కార్మికులకు పనులు కల్పించకుండా స్వార్థం కోసం ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలను తెప్పించుకొని మగ్గాలు తయారు చేస్తున్నట్లు కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. జేఆర్సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఓ కోటలా నిర్మించి ఎవరిని రానీయకుండా కట్టుదిట్టం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్థానికులు ఎవరైనా ఆ కోట గోడను దాటుకుని అవతలికి వెళితే బౌన్సర్లతో దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు కార్మిక సంఘాలు ద్వారా తెలుస్తోంది. అంతేకాకుండా దాదాపు అధునాతన జెట్ స్పీడ్ తో కలిగిన మగ్గాలు ఏర్పాటు చేసి రోజుకు ఒక్క మగ్గం ద్వారా నాలుగైదు చీరలు తయారు చేసే సామర్థ్యాన్ని ఉపయోగించడం ద్వారా ఉత్పత్తులు బాగా పెరిగి ఇతరుల మగ్గాల ద్వారా కొనుగోలు చేసే వారి సంఖ్య భారీగా తగ్గిపోయినట్లు తెలుస్తోంది. ఒకే మగ్గం ద్వారా నాలుగైదు చీరలు తయారు చేయడం ద్వారా మార్కెట్ ధర కంటే రూ 50 రూపాయలు తక్కువ ధరకు ఇచ్చిన జెఆర్ సిల్క్స్ యాజమాన్యానికి లాభాలు ఉండే అవకాశం ఉంటుంది. మగ్గాలు ఇతరులు వేయడానికి వీలుండదు . అందుకు ప్రధాన కారణం జే ఆర్ సిల్క్స్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తమ గుప్పెట్లో పెట్టుకొని సబ్సిడీపై తక్కువ ధరకే యంత్రాలను కొనుగోలు చేయడం ద్వారా పెట్టుబడి తగ్గడంతో పాటు స్థాయిలో చీరలు ఉత్పత్తులు పెరగడం వల్ల ధర తగ్గించినా కూడా అధిక లాభాలు అర్థించడానికి వీలవుతుందని చేనేత మేధావులు పేర్కొంటున్నారు. ఇటువంటి తరుణంలో అడ్డుకట్ట వేయకపోతే చేనేత పరిశ్రమ అంతా ఒకరి చేతిలోకి వెళ్లే ప్రమాదం ఉంటుందని వాటిని నమ్ముకున్న ఇతర చేనేతలకు గిట్టుబాటు ధర కలగకపోవడం వల్ల వృత్తిని వదిలేసే పరిస్థితి ధర్మవరంలో నెలకొంటోంది. చేనేత పరిశ్రమకే ఉనికికే తలమానికంగా మారిన జేఆర్ సిల్క్స్ ను అందులో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికితీయడానికి చేనేత సంఘాలన్నీ ఏకమై కార్మికులకు బాసటగా నిలవడానికి సన్నద్ధమవుతున్నారు.

**స్థానిక చేనేత సంఘాలు ఏమంటున్నాయి అంటే..**

చేనేత పరిశ్రమ ఒకరిద్దరి చేతుల్లోకి పూర్తిగా తరలిపోతున్నడంవల్ల అందులో నమ్ముకున్న ఇతర కార్మికులకు ఆ వృత్తి ద్వారా నిలదొక్కుకోలేని పరిస్థితి ఎదురవుతోందని స్థానిక చేనేత కార్మిక సంఘం నాయకులు గగోలు పెడుతున్నాయి. స్థానిక చేనేత కార్మిక సంఘాల నాయకులు ముసుగు మధు వెంకటనారాయణ జంగాలపల్లి పెద్దన్న ఈ సందర్భంగా చేనేత వ్యవస్థపై అక్కడ జరుగుతున్న అవినీతి అక్రమాలకు ఎండగడుతూ వస్తున్న అక్కడి యాజమాన్యాలు అధికారుల లాలూచీ వల్ల ఏమి చేయలేని పరిస్థితిలో తల డిల్లిపోతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పవన్ పైన పోరాటం చేస్తున్న విచ్చలవిడిగా పవర్లూమ్స్ ఏర్పాటు చేసి చేనేత పరిశ్రమను పూర్తిగా నెరవేరం చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధర్మారం అంటే చేనేత పరిశ్రమకు దేశ విదేశాల్లో సైతం గుర్తింపు ఉందని వాటిని మరిచిపోయే పరిస్థితి నేడు ఏర్పడడం బాధాకరం అంటూ సంఘాలు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి తరుణంలో పరిశ్రమను పడడం కోసం కొందరి వ్యవహార శైలి నిరసిస్తూ ఈనెల 26న జేఆర్ సిల్క్స్ ఫ్యాక్టరీ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని వారి పేర్కొంటున్నారు. ఒకే వ్యక్తి 200 రూమ్స్ జెట్ మగ్గాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆ ప్రభావం చేనేత పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులపై పడుతుందన్నారు. కార్మికులకు ఉపాధి లేకుండా చేస్తున్న జెఆర్ సిల్క్స్ ఫ్యాక్టరీ పైన యుద్ధభేరి మ్రోగించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయాన్ని ధర్మవరంలో ఏర్పాటు చేసేలా జిల్లా మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మలు కృషి చేయాలని వారి డిమాండ్ చేశారు.

**కరపత్రాలు విడుదల..**

జే ఆర్ ప్రైవేట్ సిల్క్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ ఎదురుగా ధర్నాపై సోమవారం సిపిఐ సిపిఎం అనుబంధ చేనేత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశాయి. జే ఆర్ సిల్క్స్ యాజమాని జింక రామాంజనేయులు అవినీతి అక్రమాలపై ఈ ధర్నా చేపడుతున్నట్లు కార్మిక సంఘాల నాయకులు ముసుగు మధు,. వెంకటనారాయణ, జంగాలపల్లి పెద్దన్న, మారుతి, వెంకటస్వామి రమణ, ఆదినారాయణ ,శ్రీధర్ చట్టా గంగాధర్, శ్రీనివాసులు, బాల రంగయ్య, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నలకు
# రూ.20వేల సాయం వెంటనే అందించి ఆదుకోవాలి

- ఏపీ రైతు సంఘం డిమాండ్



**కనేకల్, మేజర్ న్యూస్ :** అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం 20వేల రూపాయలను రైతన్నలకు చెల్లించి ఆదుకోవాలని ఈ ప్రతి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా డిమాండ్ తో కూడిన వింత పత్రాన్ని పీఎం నాయకులు రైతు సంఘం నాయకులు తహశీల్దార్ ఫణి కుమార్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కోరి నాగరాజు, రైతు సంఘం మండల అధ్యక్షులు జై చంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20 వేలు ఇస్తామని తెలుగుదేశం కూటమి ఎన్నికలలో హామీ ఇచ్చింది. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులు, కౌలు రైతులు పెద్దఎత్తున మద్దతు ఇవ్వడంతో భారీ మెజార్టీతో ముఖ్యమంత్రిగా చంద్రబాబు అధికారంలోకి వచ్చారన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, కష్టాల సుడిగుండంలో వున్న రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి. రైతుసంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. జిల్లాలో గత సంవత్సరం 2023 ఖరీఫ్, రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. సకాలంలో వర్షాలు రాక అతివృష్టి అనావృష్టి వల్ల సాగుచేసిన వేరుశనగ, పప్పుశనగ, మిరప, పత్తి, ఆముదం, జొన్న, కొర్ర, మొక్కజొన్న, సజ్జ పొద్దుతిరుగుడు, మినుములు, పెసులు, అలసందలు, సోయాబీన్, ఉద్దులు, ఉలవలు, తెల్ల కుసుమ, పండ్ల తోటలు ఇతర అనేక పంటలు పూర్తిగా నష్టపోయాయి. మిరప పంటకు చివర్లో నీరు అందక తీవ్రంగా నష్టపోవడం జరిగింది. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో అన్నదాతలు ఉన్నారు అన్నారు. 2023 ఖరీఫ్ లో 28 మండలాలను, రబీలో 14 మండలాలను కరువు మండలాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి, కేంద్ర కరువు బృందాలు జిల్లాలో పర్యటించినా కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదు. కావున రైతులను ఆదుకోవడానికి 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించి రైతుల ఖాతాలకు జమ చేసి రైతులను ఆదుకోవాలి అన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడు నెలలు గడిచిపోయింది వ్యవసాయానికి పెట్టుబడుల కొరకు బ్యాంకులు, ఇతర ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ రైతులు, కౌలు రైతులు తిరగాల్సి వస్తున్నది ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ రూ.20వేలు పెట్టుబడి సాయం రైతులకు ఎంతోకొంత ఉపయోగపడుతుంది. కనుక తక్షణమే పెట్టుబడి సాయం రూ.20వేలు రైతుల ఖాతాలో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ ఒత్తిడితో గత ప్రభుత్వం వ్యవసాయం మోటార్లకు మీటర్లు పెట్టేందుకు జీవో నెంబర్ 22 తెచ్చింది. మన జిల్లాలో మీటర్లు పెట్టేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలను రైతులు తిప్పి కొట్టారు. రైతులకు అండగా రైతు సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు నిలబడ్డాయి. తెలుగుదేశం పార్టీ కూడా రైతులకు మద్దతుగా నిలిచింది ప్రస్తుతం మంత్రిగా ఉన్న లోకేష్ బాబు మీటర్లను పగలగొట్టమని ఆనాడు పిలుపు ఇచ్చారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వం మాదిరే అనుసరించిన మోటార్లకు మీటర్లు పెట్టే విధానాన్ని అమలు చేయడానికి సిద్ధమవుతున్నారు. రైతుల మెడకు ఉరితాడులాంటి జీవో నెంబర్ 22ను వెంటనే రద్దు చేయాలి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలి. కొంతమంది అధికారులు రైతులను భయపెట్టి వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని తక్షణం నిలిపివేసి రైతుల ఎదుర్కొంటున్న సమస్యకు పరిష్కరించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

## గిరిజనులను చులకనగా చూస్తే చర్యలు తీసుకుంటాం

- గిరిజన కమిషన్ సభ్యులు శంకర్ నాయక్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** విద్యను అభ్యశించడానికి వచ్చిన గిరిజన విద్యార్థులను అధికారులు గాని ఇతరులు గాని ఎవరైనా చులకన భావనతో చూస్తే కమిషన్ చట్టపరంగాతీవ్రంగా చర్యలు తీసుకుంటుందని గిరిజన కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ తెలియ చేశారు. పట్టణంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను కమిషన్ సభ్యులు సందర్శించారు. ఈ సందర్భంగా కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమ కోసం ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి వారి వారి భవిష్యత్ బాగు పరిచి సితి గతులను మార్చడానికి ఎంతో కృషి చేస్తున్నాయని వెల్లడించారు. విద్యాతోనే వారు ఉన్నత స్థాయి చేరుకో గలరు భావించి ప్రత్యేకంగా గిరిజనులకు గురుకులాల విద్యా వ్యవస్థను ప్రవేశ పెట్టిందని పేర్కొన్నారు. విద్యతోనే సమాజంలో అసమానతలు తొలగించవచ్చున్న లక్ష్యంతో ప్రభుత్వాలు యానలేని కృషి చేస్తున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ లక్ష్యాలను సాధించడానికి ఇందులో పని చేసే ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. గిరిజనులు, గిరిజన విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా రాష్ట్ర ప్రభుత్వం తరపున కమిషన్ పరిష్కరించడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని స్పష్టీకరించారు. గిరిజన సమాజానికి, గిరిజనులకు, గిరిజన విద్యార్థులకు ఎవరైనా చులకన భావనతో చూస్తే కమిషన్ చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడానికి వెనుకాడదని పునరుద్ఘాటించారు. స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పారిశద్ధ్యం లోపించిందని వెల్లడించారు. తరగతులు శుభ్రంగా లేవని, ఎప్పటికపుడు శుభ్రంగా, హైజనిక్గా ఉండేలా ప్రిన్సిపల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదే విధంగా సాంఘిక శాస్త్రం భోధించడానికి టీచర్ లేదని, వెంటనే టీచర్ను నియమించడానికి అధికారులకు సిఫారసు చేస్తామని పేర్కొన్నారు. ఎస్టీకమిషన్ ఈ ప్రాంతానికి పర్యటిస్తుందని ముందస్తుగా సమాచారం ఉన్నా.. మండల అధికారులు రాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. కమిషన్ పట్ల మండల అధికారులకు ఉన్న చులకన భావనతోనే ఇలా వ్యవహరిస్తున్నారని, వీరు ఎందుకు రాలేదన్న దానిపై జిల్లా కలెక్టర్ ద్వారా మెమోలు జారీ చేయిస్తామని వెల్లడించారు. తొలుత కమిషన్ సభ్యులు అన్ని తరగతి గదులలోకి వెళ్లి బోధనపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా మెను మేరకు భోజనం, మరుగుదొడ్లు తదితర సమాచారం విద్యార్థుల నుంచి రాబట్టారు. విద్యార్థులు కష్టపడి బాగాచదవాలని, అన్నింటా రాణించి గిరిజన సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఉత్తమ హిందీ బోధకుడుగా పురస్కారం అందుకున్న దాదాపీర్

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** హిందీ దివస్ ను పురస్కరించుకొని మధుబన్ పబ్లి కేషన్ వారు ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న సన్మాన కార్యక్రమాన్ని ఈసారి దక్షిణ భారత రాష్ట్రాలకు సంబంధించి 20 సెప్టెంబర్ 2024 న కర్ణాటక లోని బెంగళూరు నగరంలో భారతీయ విద్యా భవన్ నందు ఘనంగా నిర్వహించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తూ హిందీలో అపార సేవలందిం చిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. దీనికి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఇద్దరిని ఎంపిక చేయగా అందులో రాప్తాడు మండలం గొల్లపల్లి లోని మాంటిస్సోరి ఎలీట్ పాఠ శాలలో పనిచేస్తున్న సీనియర్ హిందీ ఉపాధ్యాయుడు ఎ. దాదాపీర్ ఒకరు కావడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈయన బాల్యం తెలుగు మీడియం లో విద్యాభ్యసం జరిగినా హిందీ భాష పై మక్కువతో తన ఉన్నత చదువులలో హిందీని ఎంచుకొని దానిపై ప్రావీణ్యం సాధించడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. ముఖ్యంగా జాతీయ భాష అయిన హిందీ భాషను దేశంలోని అన్ని రాష్ట్రాల్లో అభివృద్ధి పరిచేందుకు కేంద్ర ప్రభు త్వం ఎంతో కృషి చేస్తుందని, ప్రైవేటు పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను కూడా గుర్తించి వారికి కూడా ప్రశంసలు అందించాలన్న సదుద్దేశంతో మధుబన్ పబ్లికేషన్స్ వారు దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 14వ తేదీ హిందీ డే జరపగా దక్షిణ



భారతానికి సంబంధించి ఐదు రాష్ట్రాలకు సెప్టెంబర్ 20న నిర్వహించడం అందులో ఉత్తమ బోధకులను ఎంపిక చేసి వారికి పురస్కారాలను అందించడం ఆనందదాయకమన్నారు. దాదా పీర్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పని చేస్తున్నప్పటికీ గుర్తించి ఇలాంటి పురస్కారాలు అందించడంతో మాలో నూతన ఉత్తేజం చోటు చేసు కోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి భారతదేశానికి చెందిన హిందీ ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరై ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న దక్షిణాది రాష్ట్రాల్లోని ప్రైవేటు హిందీ ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక పాఠశాలల్లోని విద్యార్థుల సాం స్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## కూటమి ప్రభుత్వ 100 రోజుల పాలన మహాద్భుతం...

**– జనసేన జిల్లా ఉపాధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి**



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వ వందరోజుల సుపరి పాలన మహాద్భుతమని జనసేన జిల్లా అధ్యక్షులు లాయర్ జయరామిరెడ్డి అన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వైసిపి ప్రభుత్వం సంక్షేమాన్ని భూతద్దంలో చూపుతూ అభివృద్ధిని విస్మరించి దౌర్జన్యాలు దుర్మార్గాలతో చిలరేగిపోయిందన్నారు. కమిషన్ల కక్కుర్తిలో కూరుకుపోయి లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని వైయస్ జగన్మోహన్ రెడ్డి నాటి పాలనను దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి సహకారంతో రాష్ట్రం పురోభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. మెగా డీఎస్సీ విడుదల, సామాజిక పింఛన్ పెంపుదల, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల ప్రారంభం తదితర కార్యక్రమాల ద్వారా వందరోజుల పాలనను ప్రజలు కొడయాడుతున్నారని జయరాం రెడ్డి అన్నారు.

## గాండ్లపెంట ఆదర్శ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి : ఏఐఎస్పి

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండల కేంద్రం లోని పేరుకు మాత్రమే ప్రైవేటు పాఠశాల అందులో వసతులు లేక విద్యా ర్థులు ఇబ్బంది పడు తున్న పాఠశాల యాజ మన్యం పట్టించు కొలేదని, హాస్టల్ విద్యా ర్థులు కాలకృత్యాలు తీర్చుకోవ



డానికి ఊరు బయట చెనులలో వెళ్ళే పరిస్థితి ఉన్న పట్టించుకొనే నాదుడు లేడని. ఈ సందర్భంగా ఏ ఐ ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీ రాజ్,డివిజన్ కార్యదర్శి అభి ఆరోపించారు. వారు మాట్లాడుతూ గాండ్ల పెంట మండలంలో ఉన్నటువంటి ఆదర్శ పాఠశాల వారు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపా యలు ఫీజులు వసూ లు చేస్తూ సరేనా తరగతి గదులు కూడా కల్పించకుండా ఇరుకు ఇరుకు గదుల్లో పాఠశాలను కొనసాగి స్తున్నారన్నారు. ఇప్పటికైనా ఆదర్శ పాఠశాలపై చర్యలు తీసుకొని విద్యార్థులకు ఏ ప్రమాదం జరగకుండా చూడాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తామన్నారు.

# న్యాయం చేయాలంటూ మృతదేహం ఎదుట వివాహిత నిరసన

**–తనకు తన కుమారుడికి న్యాయం చేయాలని డిమాండ్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మార్చురీ వద్ద వివాహిత సోమవారం మధ్యాహ్నం నిరసన చేపట్టింది. బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గార్లదిన్నె మండలంలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన హసీనాకు ఆరేళ్ల క్రితం మర్తాడు గ్రామానికి చెందిన షరీఫ్ తో 50వేల కట్నం ఐదున్నర తులాల బంగారు అందించి వివాహం చేశారు. ఏడాది గడిచిన తర్వాత వారికి కుమారుడు జన్మించాడు. దీంతో అనుమానం పెంచుకున్న భర్త సంతానం తనకు జన్మించలేదని ఆమెపై



అనుమానం పెంచుకున్నాడు. దీంతో ఈ విషయానికి సంబంధించి కోర్టుకు వారు సంప్రదించారు. ఐదేళ్ల నుంచి వివాహిత తన తల్లిదండ్రుల వద్ద ఉంటూ కుమారుడిని పోషించుకుంటుంది. ఆదివారం సాయంత్రం మర్తాడు గ్రామ శివారులో విద్యుత్ షాక్ తో షరీఫ్ మృతి చెందాడు. సోమవారం పోస్టుమార్టం ముగిసిన తర్వాత తన గ్రామానికి వెళ్లి అంత్యక్రియలు నిర్వహించేందుకు వారి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అయితే తనకు తన కుమారుడికి న్యాయం చేయాలంటూ వివాహిత షరీఫ్ కుటుంబ సభ్యులను కోరింది. తమ కుటుంబానికి నీకు ఎలాంటి సంబంధం లేదంటూ వారు తేల్చి చెప్పడంతో ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి నిరసనకు దిగింది. తనకు తన కుమారుడికి న్యాయం చేసేంతవరకు మృతదేహాన్ని తీసుకొని వెళ్లేందుకు నిరాకరించింది. దీంతో అంబులెన్స్ ఎదుట బైఠాయించి వారి కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వారిని వారించిన ఆమె వినలేదు. ఏళ్ల తరబడి తాను న్యాయం కోసం పోరాడానని భర్త మృతి చెందిన తనకు న్యాయం చేయరని దీంతో భీష్మించ్చుకు కూర్చుంది. తనకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేసింది. వివాహ సమయంలో అందించిన నగదు బంగారాన్ని తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేసింది. వారి కుటుంబ సభ్యులను అడిగిన వారు ససేమిరా అనడంతో గంటల తరబడి వ్యవహారం కొనసాగింది. అనంతరం పెద్దమనుషుల వ్యవహారంతో కథా ముగిసింది.



## రమణ కొట్టాలులో ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి యువనేత పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను అనంతపురము రూరల్ మండలం కురుగుంట పంచాయితీలోని రమణా కొట్టాలులో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు వి.రమణ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తొలుత పరిటాల శ్రీరామ్ జన్మదిన కేకును రమణ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లితండ్రుల రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకుని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఏ కష్టం ఎల్లాప్పుడు అండగా నిలిచే యువ నాయకుడు పరిటాల శ్రీరామ్ అని కొనియాడారు. భవిష్యత్తులో పరిటాల శ్రీరామ్ రాజకీయంగా మరింత ఉన్నతికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పాస్టర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి..

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల ముందు మహాపాదయాత్రలో నారా లోకేష్ పాస్టర్లకు ఇచ్చిన హామీ మేరకు గౌరవ వేతనం వెంటనే ఇవ్వాలని జిల్లాలోని పలువురు పాస్టర్లు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్వో రామకృష్ణరెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిషఫ్ శామ్యూల్ శ్రీనివాస్, పాస్టర్లు



ఫ్రెడ్రిక్‌బాబు, ఇసాక్ ప్రదీప్‌కుమర్,దేవరాజు, విజయ్, డానియల్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా దాదాపు 2వేల మంది పాస్టర్లు ఉన్నామని,గ్రామీణ మారుమూల ప్రాంతాల్లో కూడా దేవుని సేవ చేస్తున్నామన్నారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో పాస్టర్లకు సొంత ఇళ్లు లేక బాడుగ ఇళ్లల్లో అద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆలయ పూజరులు, మసీదు ముతవల్లిలకు ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తోందని, అదే తరహాలో పాస్టర్లకు ప్రతి నెల రూ. 15,000 గౌరవ వేతనం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. జిల్లాలోని పాస్టర్స్‌కు హెడ్ క్వార్టర్స్‌లో ఇళ్ల స్థలాలు,పక్కా ఇల్లు మంజూరు చేయాలని, మండల స్థాయిలో క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్, స్మశాన వాటికకు స్థలము కేటాయించాలని కోరారు. గ్రామములలో దేవుని సేవ చేస్తూ ఉన్నప్పుడు మాకు రక్షణ కల్పించాలలని కోరారు. క్రిస్టియన్ కార్పొరేషన్ ద్వారా క్రైస్తవులకు ఆర్థిక సహాయమును అందించి యువతకు జీవనోపాధి పై స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని డీఆర్వోను వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పాస్టార్లు పాల్గొన్నారు.

## కార్మిక చట్టాలను కొనసాగించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కార్మిక హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వ నిరంకుశ వైఖరి వీడాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా బ్లాక్ డే పాటిస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐజీ కార్యాలయం ముందు జిల్లా కార్మిక సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి, సీఐటీయూజిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్,ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ లు మాట్లాడుతూ శ్రమజీవులు అయినటువంటి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను కాలరాయడం అన్యాయమన్నారు. లేబర్ కోడ్లను రద్దు చేయకపోతే కార్మిక సంఘాల మరో చారిత్రక ఉద్యమానికి శ్రీకారం చూడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు రాజేష్ గౌడ్, నాగమణి, ఏసురత్నం,చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణుడు,మల్లికార్జున,రాజు, శ్రీనివాసులు, నాగవేణి, చిరంజీవి, సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం..

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో అనంతపురంలోని సర్వజన ఆస్పత్రి వద్ద పేద ప్రజలకు ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి అన్నదానం చేశారు. ట్రస్టు సభ్యులు ప్రవాస భారతీయులు మా అన్నయ్య కల్లమడి రవీంద్రనాథ్ వారి సతీమణి రమాదేవి వారి కుమార్తె సుచరిత పుట్టినరోజును పురస్కరించుకొని, అన్నప్రసాద కార్యక్రమానికి సహకరించారన్నారు. ఈ కార్యక్రమము చేయడం మాకెంతో సంతోషంగా ఉందని ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి పేర్కొన్నారు. దాదాపు 250 మందికి అన్నదానం చేశామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సౌదామణి, నబి రసూల్, ఓబులపతి, కిష్టప్ప, మణిదీప్, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులను వేధిస్తున్న పామిడి మండల ఎంఈఓ1పై విచారణ జరిపించాలి..

**– ఏపీటీఎఫ్.. యుటిఎఫ్.. డిటిఎఫ్.. బిఈడి అసోసియేషన్ డిమాండ్..**

**– డీఈఓకు ఉపాధ్యాయుల ఫిర్యాదు..**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయ సంఘాల వేదిక అనంతపురం జిల్లా పామిడి మండలం ఎంఈఓ 1 ఏడు సంవత్సరాల నుండి పనిచేస్తూ వివిధ రకాల వ్యక్తిగత సామూహిక సమస్యలను సృష్టిస్తున్నారని ఏపీటీఎఫ్, యుటిఎఫ్, డిటిఎఫ్, బిఈడి అసోసియేషన్ నాయకులు అన్నారు. ఉపాధ్యాయులు ఆత్మగౌరవం దెబ్బతినేలా నడుచుకుంటూ ఉపాధ్యాయులను తీవ్ర మానసిక వేదనలకు గురి చేస్తూ ఉండడమే కాకుండా పని సర్దుబాటు విషయంలో అనేక సమస్యలను పరిష్కరించకుండానే ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడంతో సంఘ సంఘ నాయకులుగా సిఎస్సి వారి విడుదల చేసిన నిబంధనల మేరకే సర్దుబాటు చేయాలని ప్రశ్నించిన సంఘాల నాయకులపై ఇష్టారాజ్యంగా తన పని తాను చేసుకోవడమే కాకుండా ఉపాధ్యాయులపై అసంబద్ధ విషయాలను తన పై అధికారులకు చర్యకై ఉపక్రమించడానికి ఉపాధ్యాయ సంఘాల వేదిక తీవ్రంగా ఖండిస్తూ సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి కి ప్రాతినిధ్యం చేస్తూ వాస్తవ పరిస్థితులను పరిశీలించి విచారణ చేపట్టి తగు చర్యలు



తీసుకోవాలని వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల వేదిక నాయకులు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాయల్ వెంకటేష్ ,సిరాజుద్దీన్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగమయ్య ,గోవిందరాజులు బిఈడి అసోసియేషన్ జిల్లా నాయకులు లింగమూర్తి డిటీఎఫ్ నాయకులు జార్జ్ ,పురుషోత్తమ్ నాయకులు దాదాపు 100 మంది పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలి – ఎస్ఎఫ్ఐ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వసతి గృహాల్లో వసతి పొందుతున్న విద్యార్థులకు ప్రస్తుతం పెరిగిన ధరలకు మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు సిద్ధు, ఓతురు పరమేష్ మాట్లాడుతూ వసతి గృహాల్లో అత్యధికంగా గ్రామీణ పేద విద్యార్థులు ఉంటూ చదువుకుంటారని, ప్రస్తుతం మెస్, కాస్మోటిక్ చార్జీలు చాలక విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పెంచాలని కోరారు. వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టులు, వర్కర్ల



పోస్టులను భర్తీ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు భీమేష్ ,ఉపాధ్యక్షుడు సోము, పట్టణ సహాయ కార్యదర్శి గణేష్ ,నాయకులు సాయి,మహేష్, పాల్గొన్నారు.

## నియోజకవర్గ స్థాయి పోటీలకు పలు జట్లు ఎంపిక

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : మండల స్థాయిలోని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నందు పుట్టపర్తి మండలానికి చెందిన పలుజట్లు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంఈఓ బొల్లి ప్రసాద్ పేర్కొన్నారు. ఆయన సోమవారం పుట్టపర్తి ఉన్నత పాఠశాలలో 21, 23 తేదీల్లో వివిధ జట్ల మధ్య పోటీల నిర్వహించారు. ఈ పోటీలలో వాలీబాల్ లో పెడపల్లి, కబాడీ పుట్టపర్తి, కోకోలో ,వెంగళమ్మ చెరువు, బ్యాట్మింటన్ పుట్టపర్తి, ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారని వీరందరూ మండల స్థాయి నుండి నియోజకవర్గస్థాయికి ఎంపికయ్యారు వీరికి నియోజకవర్గస్థాయిలో పోటీలు త్వరలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, రమేష్ బాబు ,రామకృష్ణ సుజాత సుధామణి పీడీలు విద్యార్థులు,



ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొత్త నాయకత్వంతో ఆర్ఇఎఫ్ పునర్వ్యవస్థీకరణ..

**– వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రిజర్వేషన్ ఎంప్లాయిస్ ను కొత్త కమిటీల ద్వారా పునర్వ్యవస్థీకరిస్తున్నట్లు ఆర్ ఇ ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర ఒక ప్రకటనలో తెలియజేశారు. గత నాలుగేళ్లుగా రిజర్వేషన్ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యల పరిష్కారం లో అద్భుతమైన విజయాలు సాధించిందని, ఫెడరేషన్ లోకి కొత్త నాయకత్వాన్ని తీసుకోవడం ద్వారా ఆర్ ఇ ఎఫ్ ను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకోసం ప్రస్తుత కమిటీలను రద్దుచేసి కొత్త నాయకత్వానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. స్థానిక ఉపాధ్యాయ భవనం నందు రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగిందని ఈ సమావేశంలో నాయకులందరూ అభిప్రాయాలు మేరకు ప్రస్తుత ఉన్నటువంటి కమిటీలు మూడు సంవత్సరాలు కాలవ్యవధి కావడం వల్ల రాష్ట్ర, జిల్లా ,తాలూ కా కమిటీలు రద్దు చేయనున్నట్లు రామచంద్ర తెలిపారు. పాత కమిటీల స్థానంలో కొత్తవారికి అవకాశం ఇచ్చి ఆర్ ఇ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం రానున్న నవంబర్ 9 నాటికి అన్ని స్థాయిల్లో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ




మైనారిటీ ఉద్యోగుల సమస్యలపై లోతైన అవగాహన కలిగి చురుకుగా పని చేయాలనుకుంటున్న ఉద్యోగులకు ఆర్ ఇ ఎఫ్ కమిటీల్లో ప్రాధాన్యత ఇవ్వనట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో కొత్త కమిటీల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఈఎఫ్ సేవలను విస్తరించబోతున్నట్లు రామచంద్ర తెలిపారు. సమావేశంలో ఆర్ ఇ ఎఫ్ రాయలసీమ అధ్యక్షుడు ఎండి నాగభూషణం, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు పి సుధాకర్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు, మహిళా నాయకురాలు డాక్టర్ హేమలత ఇంకా ఆర్ ఇ ఎఫ్ నాయకులు గోపాల్, మల్లికార్జున, రమణ తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యాయత్నం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని జిల్లా కలెక్టరేట్ లో ప్రజా ఫిర్యాదుల కార్యక్రమానికి వచ్చిన పామిడి మండల కేంద్రానికి చెందిన కుమ్మర సూర్యనారాయణ అనే రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. గార్లదిన్నె మండలంలోని బూదేడు గ్రామ పొలం లో తనకు ఉన్న 1.54 ఎకరాల భూమికి సంబంధించి వన్ బి అడంగల్ చేయమంటే రెవెన్యూ



అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆవేదనతో రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతనిని గమనించిన స్థానికులు అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతనికి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

## అట్టహాసంగా చమన్‌సాబ్ తనయుడు ఉమర్ ముక్తార్ జన్మదిన వేడుకలు

**– శుభాకాంక్షలు తెలిపిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**



అనంతపురము విద్య మేజర్ న్యూస్ : అనంతపురము జిల్లా జెడ్పీ మాజీ చైర్మన్, దివంగత చమన్ సాబ్ తనయుడు టిడిపి యువ నాయకుడు ఉమర్ ముక్తార్ జన్మదిన వేడుకలు సోమవారం తన నివాసంలో అభిమానులు మధ్యలో అట్టహాసంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు అనంతపురము అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ఉమర్ ముక్తార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. చమన్‌సాబ్ ఆశయాలను ముందుకతీసుకెళ్లి ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే దగ్గుప్రాటి ప్రసాద్ ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు జిల్లా వ్యాప్తంగా చమన్‌సాబ్ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బీసీ, దూదేకుల (నూర్‌బాషా) సంఘం నాయకులు తరలివచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. విచ్చేసిన వారందరికి వైభవ్ లోకేష్,నరలింహులు, హరి తదితరులు భోజన ఏర్పాట్లు ఏర్పాటు చేశారు.

## దళిత పెట్రోలు డీలర్లకు న్యాయం చేయాలి

అనంతపురం రూరల్ మేజర్‌న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్ కోటాలో తనకు మంజూరైన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బి.పి.సి.ఎల్) పెట్రోల్ బంకును రెడ్డి కులానికి చెందిన వ్యక్తులు దురాక్రమణ చేసి తనకు తీవ్ర నష్టం కలిగించారని డీలర్ భూమి పోగుల నాగరాజు సోమవారం అనంతపురం రూరల్ డిఎస్పి టి.వెంకటేశ్వర్లుకు ఫిర్యాదు చేశారు.అనంతపురం జిల్లా గార్లదిన్నె మండల కేంద్రంలో తన పేరు మీద బి.పి.సి.ఎల్ పెట్రోల్ బంకు మంజూరైనట్లు నాగరాజు తెలిపారు. తనకు సర్వహక్కులు కలిగిన ఈ పెట్రోలు బంకును రెడ్డి కులస్తులు తనకు దక్కకుండా వారి సొంతం చేసేందుకు ప్రయత్నం చేసి ప్రస్తుతం నిరుపయోగంగా మార్చారని, తన బంకును తనకు అప్పగించాలని, ఎస్సీ రిజర్వేషన్లు దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని నాగరాజు కోరారు. టిడిపి నాయకుడు ఏ నాగేష్, ఎం బాలరాజు, పెద్దవడుగూరు సర్పంచ్ జి సుంకన్న, ఎమ్మార్పీఎస్ నాయకుడు గుడిసె భూపతి, సంజీవ రాయుడు, రామచంద్ర తదితరులు డీఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు.



# నేర ప్రవృత్తి గలవారికి
# కనువిప్పు అయ్యేలా తీర్పు వెలువరించిన జిల్లా కోర్టు

- కందుకూరు శివారెడ్డి హత్య కేసులో ఏడుగురికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార శిక్ష
- శిక్ష పడిన వారిలో ఐదుగురు స్వయానా అన్నదమ్ములు. అందరూ రౌడీషీటర్లు
- అందులో సాకే బాలకృష్ణ, సాకే రమేష్ గతంలో 4 హత్య కేసులు, నాలుగు మానభంగం, బాంబుల కేసులలో నిందితులు. సాకే అశోక్ పోక్సో కేసులో నిందితుడు
- దర్యాప్తు అధికారి, పి.పి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి హత్య కేసులో 7 మందికి రెండు జీవిత కాలాల కఠిన కారాగార 30000/- జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి .శ్రీనివాస్ సోమవారం సంచలన తీర్పు వెలువరించారు. కేసు పూర్వాపరాల్లోకి వెళితే... అనంతపురం రూరల్ మండలం కందుకూరు గ్రామానికి చెందిన దెయ్యం శివారెడ్డి(హతుడు) వ్యవసాయం చేసుకుంటూ గ్రామంలో శ్రీ మోక్షన్ పేరుతో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ నడుపుకుంటూ ప్రశాంతంగా జీవనం సాగించేవాడు. వార్డు మెంబరుగా గెలిచి రాజకీయంగా కూడా గ్రామస్థాయిలో ఎదిగాడు. శివారెడ్డి హత్య జరగకముందు 5 నెలల క్రితం అనగా 15-10-2017 తేదీన కందుకూరు గ్రామంలో పీర్ల పండుగ జరిగింది. అదే గ్రామానికి చెందిన బోయ సాకే బాలకృష్ణ అతని కుటుంబ సభ్యులు పీర్ల పండుగ సందర్భంగా అలాయ్ (సావిసోన్)త్రొక్కుతున్నారు. అదే సమయంలో శివారెడ్డి నీటి సరఫరా నిమిత్తం నీళ్ల ట్యాంక్ ఆటోను తీసుకొని గ్రామంలోకి వస్తుండగా, బాలకృష్ణ అతని తమ్ముళ్లు దారి ఇవ్వకుండా అడ్డుకొని శివారెడ్డి తో గొడవ పెట్టుకున్నారు. ఆ గొడవలో శివారెడ్డికి అతని తమ్ముడు నరసింహారెడ్డికి, బాలకృష్ణకు గాయాలైనాయి. ఆ గలాటా సందర్భంలో బాలకృష్ణ పంచ ఊడిపోయింది. డ్రాయర్ లేని కారణంగా అతనికి గ్రామంలో అవమానం జరిగింది. ఆ తర్వాత ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకున్నారు. తదనంతరం ఇరువర్గాలు రాజీ పడి లోక్ అదాలత్ ద్వారా కేసులు కొట్టి వేయించుకున్నారు. అయితే బాలకృష్ణ గ్రామంలో పీర్ల పండుగ రోజున తనకు జరిగిన అవమానాన్ని మనసులో పెట్టుకొని, కక్ష పెంచుకొని, శివారెడ్డిని చంపుతానని బాలకృష్ణ ప్రచారం చేసుకుంటూ అవకాశం కోసం ఎదురు చూస్తున్నాడు. 30-03-2018 తేదీ సాయంత్రం 5:30 గంటల సమయంలో శివారెడ్డి అతని కుమారుడు భాను ప్రకాశ్ రెడ్డి వారి పొలంలో గడ్డి కోసుకొని దానిని మోటార్ సైకిల్ పై వేసుకొని, భాను ప్రకాశ్ రెడ్డి మోటార్ సైకిల్ నడుపుతుండగా శివారెడ్డి మధ్యలో గడ్డి మోపు వేసుకొని ఇంటికి పోతుండగా, దారిలో అంకె భీముడు పొలం వద్ద బోయ సాకే బాలకృష్ణ అతని చిన్న తమ్ముడు విక్రం ఎదురుగా మోటార్ సైకిల్ లో వచ్చి ఆపగా, భాను ప్రకాశ్ రెడ్డి ఆపకుండా ముందుకు పోతుండగా, బాలకృష్ణ తమ్ముళ్లు రమేష్, అశోక్ మరియు సూర్యనారాయణ అను వారు మరొక మోటార్ సైకిల్ పై వచ్చి భాను ప్రకాష్ రెడ్డి మోటార్ సైకిల్ ను ఢీకోట్టారు. అప్పుడు భాను ప్రకాశ్ రెడ్డి, శివారెడ్డి క్రింద పడగా, బాలకృష్ణ, విక్రం, సూర్యనారాయణలు తమ వద్ద ఉన్న వేట కొడవళ్ళు తీసుకొని విచక్షణారహితంగా నరికినారు. మా నాన్నను చంపొద్దని భాను ప్రకాష్ రెడ్డి వేడుకొనగా అతనిని కూడా చంపేందుకు బాలకృష్ణ తమ్ముళ్లు బోయ సాకే భాస్కర్, సాకే విజయ్, బాలకృష్ణ కొడుకు సాకే హరి లు వేటకొడవల్లతో వెంటపడ్డారు. భాను ప్రకాష్ రెడ్డి అరుపులు విని ప్రక్క పొలంలో ఉన్న, భాను ప్రకాష్ రెడ్డి చిన్నాన్న నరసింహారెడ్డి, నాగిరెడ్డి, సతీష్ రెడ్డిలు అక్కడికి రాగానే సదరు వ్యక్తులు కేకలు వేసుకుంటూ మిమ్మల్ని కూడా చంపుతాం నా కొడుకుల్లారా అని అరుచుకుంటూ వేటకొడవళ్లతో పాటు మూడు మోటార్ సైకిల్లలో పారిపోయారు. శివారెడ్డి తీవ్ర రక్త గాయాలతో అక్కడికక్కడే చనిపోయాడు. భాను ప్రకాశ్ రెడ్డి ఇటుకలపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. క్రైమ్ నెంబర్. 26/2018 గా ఐపీసీ సెక్షన్ 147, 148, 307, 302 r/w 149 గా నమోదైంది.

ఆ తర్వాత పోలీసులు కేసు దర్యాప్తు చేసి, చంపిన వారి పైన, వారికి ఆర్థికంగా సహాయం చేసి, ఆశ్రయం కల్పించిన వారిపైన మొత్తం 12 మందిపై ఐపీసీ సెక్షన్లు 147, 148, 120(బీ), 307, 302, 109 %తీ/షు%. 149, మరియు ఆమ్స్ సెక్షన్ 25 (1బీ) (బీ) క్రింద చార్జిషీటు దాఖలు చేశారు. అందులో సాకే విక్రం, సాకే హరి లు మైనర్లు కావడం వలన వారిపై జువెనైల్ కోర్టులో కేసు నడుస్తోంది. మిగిలిన 10 మందిపై బోయ సాకే బాలకృష్ణ/ఏ1, బోయ సాకే రమేష్/ఏ 3, బోయ సాకే అశోక్/ఏ 4, బోయ సాకే భాస్కర్/%ూ%5, బోయ సాకే విజయ్ కుమార్/ఏ 6, తలారి సూర్యనారాయణ/ఏ 8, తలుపూరి మహేంద్ర/ఏ 9, బోయ సాకే ఓబులమ్మ/ఏ 10, బుక్కే ప్రభాకర్ నాయక్/ఏ 11, బొగ్గ ప్రసాద్/ఏ 12 అను వారిపై అనంతపురం జిల్లా సెషన్స్ కోర్టులో . 74/2022 గా కేసు నమోదై, ప్రాసిక్యూషన్ తరపున 12 మంది సాక్షులను విచారించారు.

# పాతచామలపల్లి గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం'



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** సోమవారం మండల పరిధిలోని పాతచామలపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని కూటమి నాయకులు కలసి ప్రారంభించారు. అనంతరం కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజుల్లోనే ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ప్రభుత్వం అందించే సామాజిక పింఛన్లు రూ.3000ల నుంచి ఒకే సారి రూ.4000లకు ముఖ్యమంత్రి చంద్రబాబు పెంచి అత్యంత సాహొసోపేతమైన నిర్ణయం తీసుకున్నారనీ పేర్కొన్నారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసి ప్రజల ఆస్తులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత కల్పించారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల 1న జీతాలు చెల్లింపు కార్యక్రమం చేపట్టారు. విజయవాడలో వరద బాధితులను కంటికి రెప్పలా 10 రోజుల పాటు బస్సులో ఉండి ఓ తండ్రిలా ప్రజల్ని ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా 16 వేల 437 మందికి ఉద్యోగాలు కల్పించడానికి టీడీపీ ప్రభుత్వం మెగా డీఎస్సీనీ ప్రకటించడం హర్షించదగ్గ శుభ పరిణామం అన్నారు. పేదల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అన్న క్యాంటీన్ ద్వారా రూ.5లకే కడుపు నిండా నాణ్యమైన భోజనం అందించే బృహత్తర కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా 100 అన్న క్యాంటీన్ లకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. పంచాయతీలకు రూ. 1452 కోట్లు మంజూరు చేసి పంచాయతీలకు ప్రాణం పోసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది చంద్రన్న కూటమి ప్రభుత్వం అన్నారు. వెనుకబడిన సత్యసాయి జిల్లాలో కీయా వంటి ప్రపంచ ప్రసిద్ధిగాంచిన పరిశ్రమ రావడం వల్ల ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయి అంటే ముఖ్యమంత్రి చంద్రబాబు పుణ్యమే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేనా మండల అధ్యక్షులు ప్రవీణ్ చిన్న, టీడీపీ నాయకులు విశ్వనాథ్ రెడ్డి వి లక్ష్మీనారాయణప్ప కిష్టప్ప, వి శివప్ప, ఎం లక్ష్మీదేవి, అలివేలమ్మ, వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల అరాచకాలకు అడ్డకట్ట వేయాలని
## కలెక్టర్‌కు సిపిఎం నాయకుల వినతి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :మండలం రాళ్ల అనం తపురం నందు జెకె పల్లి గ్రామ రెవెన్యూ పొలంలో 50, 51, 49%ూ, 33దీ% సర్వే నెంబర్లలో కొంతమంది రాజకీయ నాయకు లామని చెప్పుకుంటూ దొంగ పట్టాలను సృష్టించుకుని అక్రమంగా ఈ సర్వే నెంబర్లలో ఇల్లును కూడా నిర్మించు కోవడం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ ఎస్ వెంకటేష్, సిపిఎం మండల కార్యదర్శి పెద్దన్న, సిఐటియు మండల కార్యదర్శి బండల వెంకటేష్ లు కలెక్టర్ ను కోరినట్లు తెలిపారు. వారు మాట్లాడుతూ నిరుపేదలుగా ఉన్న వారు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ సర్వే నెంబర్ల భూమిని సమాచార చట్టం కింద రెవెన్యూ అధికారు లను అడగడంతో ఎటువంటి ఈ సర్వే నెంబర్లకు సంబంధించి ప్రైవేట్ స్థలం కాదని ఎవరికి ఎటువంటి పట్టాలు లేవని ఈ మొత్తం స్థలం ప్రభుత్వ స్థలమని తేల్చి రెవెన్యూ అధికారులు చెప్పడం జరిగింద న్నారు. ఇందులో పేదలందరూ కలిసి గుడిసెలు వేసుకో వాలని వెళితే వారిపై దౌర్జన్యంగా దాడులకు దిగడం జరిగిందని కలెక్టర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ప్రభుత్వ భూములను అక్రమంగా కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ఈ ప్రభుత్వ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవా లని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే సిపిఎం పార్టీగా చూస్తూ ఊరుకోమని ఈ ప్రభుత్వ స్థలంలో పేదలందరిని తీసుకెళ్లి నివాసం ఉండడానికి గుడిసెలు వేసుకొని తీరుతామని తెలియ జేశారు. ఈ కార్య క్రమంలో బాబు, బాబ్జాన్, మహబూబ్ బాషా, ముత్తూజ, యంగ్ ముని, రామచంద్ర, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో యాడికి క్రీడాకారులకు బంగారు పతకాలు



యాడికి, మేజర్ న్యూస్ : ఆరవ ఇంటర్ స్టేట్ కరాటే ఛాంపియన్షిప్ 2024, కర్నూల్ లోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన పోటీలలో యాడికి క్రీడాకారులు ప్రతిభ చాటి బంగారు పథకాలు సాధించినట్లు గురువు రామచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో యాడికి మండలానికి చెందిన క్రీడాకారులు భార్గవి, భార్గవ సాయి విశేష ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు, వరుణ్, నేహా, కీర్తన, జయ సాయి వెండి పతకాలు సాధించినట్లు రామచంద్ర తెలిపారు. మండలానికి చెందిన క్రీడాకారులు ఈ విజయాలు సాధించడం పట్ల పలువురు అభినందించారు. ప్రస్తుత సభ్య సమాజంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలంటే విద్యార్థులకు బాల్యం నుండే ఆత్మరక్షణ క్రీడలైన కరాటే కుంగ్ ఫు లాంటి వాటిని ప్రోత్సహిస్తూ, శిక్షణ అందించడం ఉత్తమమని రామచంద్ర పేర్కొన్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

పరిగి, మేజర్ న్యూస్ : పరిగి మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో అక్రమ కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకున్నట్లు పరిగి ఎస్ఐ రంగుడు యాదవ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రంగుడు యాదవ్ మాట్లాడుతూ వచ్చిన సమాచారం మేరకు అక్రమ మద్యం నిల్వచేసిన నంజుడప్పని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 180(ఎంఎల్) 96 ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామని తెలియజేశారు. ప్రజలు అక్రమ మద్యం గురించి ఫిర్యాదు చెయ్యదలిచినచో 9440901879కు ఫోన్ చేసి సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## పంటకోత ప్రయోగాలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామం లో సిద్దారెడ్డి కి చెందిన పొలం లో సోమవారం మండల వ్యవసాయా ధికారి ని భారతి ఆధ్వర్యంలో సర్వే నెం 81 లో వేరుసెనగ పంట యందు 5ిి5 విస్తీర్ణం లో పంటకోత ప్రయోగాలు నిర్వహిం చారు. 4.850 కిలోల దిగుబడి వచ్చినట్లు అధికారులు తెలిపారు. అధిక దిగు బడి కి తగు సూచ నలు, సలహాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్నమయ పంటకు సబ్సిడిలో అందిస్తున్న విత్తనాలు ను రైతన్నలు సద్వి నియోగం చేసుకోవా లని కోరారు. ఉప గణాంక అధికారి శివప్రసాద్, సహాయ గణాంక అధికారి భాస్కర్, విఆర్వో ముబారక్, వి.ఏ.ఏ ప్రశాంతి, సుబ్బయ్య, రైతన్నలు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి వ్యవస్థల్ని, రాష్ట్రాన్ని నాశనం చేశాడు

- కనీసం ఒక్క టీచర్ పోస్టు కూడా ఇవ్వలేదు – ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి విమర్శలు
- వంద రోజుల్లోనే ఎన్నో కార్యక్రమాలు చేశామన్న దగ్గుపాటి – నడిమివంక మరవవంకల సైడ్ వాల్స్ నిర్మిస్తాం
- అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డ్ తరలింపు హామీలు నెరవేరుస్తాం

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : గత ఐదేళ్లలో జగన్ రెడ్డి వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి... రాష్ట్రాన్ని నాశనం చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన సాయి నగర్ లో పర్యటించారు. స్థానిక టిడిపి, బిజెపి, జనసేన నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి.. గత వందరోజుల్లో చేపట్టిన కార్యక్రమాల గురించి వివరించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేస్తూ ముందుకు సాగారు. అలాగే ప్రజల సమస్యలు కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే రాష్ట్రం ఎన్ని కష్టాల్లో ఉన్నప్పటికీ... ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు. గతంలో 2వేల రూపాయలు ఉన్న పింఛన్లు 3వేలు చేసేందుకు జగన్ రెడ్డి.. ఐదేళ్ల సమయం తీసుకుంటే.. తాము అధికారంలోకి వచ్చిన మొదటి రోజే మూడు వేలు ఉన్న పింఛన్లను 4వేల రూపాయలు చేశామన్నారు. గత ఐదేళ్లలో ఒక్క ఉపాధ్యాయ పోస్టు అయిన భర్తీ చేశారా అని ఆయన నిలదీశారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత 16 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ విడుదల చేశామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను సైకో జగన్ రెడ్డి మూసివేసారని కానీ తాము వాటిని తిరిగి ప్రారంభించినట్లు వివరించారు. రైతులకు ఇవ్వాల్సిన బకాయిలు కూడా పెద్ద ఎత్తున చెల్లించామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం 1600 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినట్లు దగ్గుపాటి వెల్లడించారు. మరోవైపు నగరంలో ప్రధాన సమస్యగా ఉన్న నడిమి వంక, మరవ వంక సైడ్ వాల్స్ నిర్మాణం కోసం.. ఇప్పటికే మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. తాజాగా ఆయన అనంతపురం జిల్లాకు



వచ్చిన సందర్భంగా వినతిపత్రం కూడా అందజేసినట్లు తెలిపారు. భారీ వర్షాల సమయంలో చాలా కాలనీలు నీట మునుగుతున్నాయని.. దీనిని నివారించేందుకు 124 కోట్ల అంచనాలతో సైడ్ వాల్ నిర్మాణం చేపడుతామన్నారు. త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డులకు సంబంధించి కూడా పనులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగరాజు, బిజెపి జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి లలిత్ కుమార్, జనసేన వీర మహిళ రాయలసీమ అధ్యక్షురాలు పెండ్యాల శ్రీలత, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, టిఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు కూతురు లక్ష్మీనరసింహ, టిడిపి సీనియర్ నాయకులు నారాయణ స్వామి యాదవ్, మణికంఠ బాబు, మైనార్టీ నాయకులు సైఫద్దిన్, తాజుద్దీన్, మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ మున్వర్, డిష్ ప్రకాష్, హేమలత, కడియాల కొండన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నీట్ ర్యాంకర్ మోహన్‌కు రూ.25వేల ఆర్థిక సాయం

**మడకశిర, మేజర్, న్యూస్:** మండల పరిధిలోని వైబీహళ్ళి గ్రామానికి చెందిన కొండప్ప కుమారుడు మోహన్ నీట్ లో ర్యాంక్ సాధించి కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించారు. ఫీజు చెల్లించడానికి ఆర్థిక స్తోమత్తలేక పోవడంతో మోహన్ సోమవారం బుళ్లసముద్రం ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు విశ్వనాథన్ ను సంప్రదించగా ఆయన వెంటనే స్పందించి, వైబీహళ్ళి గ్రామానికి చెందిన వైఎస్ జనార్ధన్ రెడ్డిని ఫోన్ ద్వారా ఆయన సంప్రదించి, విషయం తెలిపారు.అనంతరం జనార్ధన్ రెడ్డి వెంటనే ఫోన్ పే ద్వారా 25000 రూపాయల మొత్తం నగదును ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథ్ ద్వారా విద్యార్థి మోహన్ కు అందజేశారు. బాగా చదువుకుని భవిష్యత్ లో పేద విద్యార్థులకు సహకారం అందించాలని విద్యార్థి మోహనకు ఆయన సూచించారు. తనకు ఆర్థిక సాయం



చేసిన దాత జనార్ధన్ రెడ్డి, హెచ్ఎం విశ్వనాథ్ కు మోహన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు,పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా అరికట్టాలని సిపిఐ నాయకుల వినతి..

తనకల్లు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చెన్నారాయ గుడి ప్రాజెక్టు కాలువలో సమీపాల్లో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని సోమ వారం ప్రజా సమస్యల ప్రజా వేదికలో తహసిల్దార్ శోభా సువర్ణమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇసుక రీచ్ లు ఏర్పాటుచేసిన సిజి ప్రాజెక్ట్ నది పరిహార ప్రాంతాల్లో అక్రమ ఇసుక దందా జరుగుతోందని ఇక్కడి నుండి కర్ణాటక రాష్ట్రా నికి చిత్తూరు, మదనపల్లి తదితర ప్రాంతాలకు ఇసుకను తరలించకపోతున్న అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోయే పరిస్థి తులు ఏర్పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రన్నారు. వెంటనే ఈ పరిస్థితులపై అధికా రులు



చర్యలు తీసుకొని రైతులకు చాలా కష్టాలు ఎదురవుతాయన్నారు. ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ ల ద్వారానే ఇసుకను అందివ్వా లని అక్రమంగా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ఆందో ళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు రూ.50 వేలు విరాళం

నల్లమాడ, మేజర్ న్యూస్ : వరద బాధితులకు ఆర్థిక సాయం అందు కునేందుకు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు నల్లమాడ మండలం పుట్టకప్ప కొట్టాలకు చెందిన రిటైర్డ్ అధికారులు నాగేశ్వరరావు, రామమూర్తిలు రూ. 50 వేలు అందజే యడం జరిగింది. దీంతో తాము కూడా వరద బాధితులు ఆదుకునేందుకు ముందుండి మానవ త్వంతో సహాయం



అందించినట్లు తెలిపారు. విరాళ మందు చేసిన ఇరువురి విశ్రాంత ఉద్యోగులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి లు అభినందనలు తెలిపారు.

# జడ్పీ పాఠశాలకు మైక్ సెట్, బీరువా వితరణ చేసిన పూర్వ విద్యార్థులు



మదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991–92 ఏడాదిలో పదవ తరగతి చదివిన విద్యార్థులు ఇటీవల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో తాము విద్యనభశించిన పాఠశాలకు మంచి చేయాలన్న ఆలోచనతో జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలకి మైక్ సెట్, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలకు బీరువాను విరాళం చేశారు. తాము చదివిన పాఠశాలను గుర్తుంచుకొని విరాళం అందించిన పూర్వపు విద్యార్థులను ప్రధాన ఉపాధ్యాయులు రాఘవేంద్ర, రామాదేవి లు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వక విద్యార్థులు ఫక్రుద్దీన్, జగన్, రామానాయుడు, మౌలా, చంద్రకళ, శివమ్మ శ్రీదేవి, మునిస్వామి, భీమ్లా నాయక్, ఉపాధ్యాయులు నాగరాజు, ఉమాదేవి, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# చెకుముకి పరీక్షల పోస్టర్లు విడుదల




కదిరి, మేజర్ న్యూస్: మూడుదశాబ్దాలుగా విద్యార్థులో సైన్స్ పట్ల అభిరుచి పెంచడానికి జన విజ్ఞాన వేదిక అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చెకు ముకి సైన్స్ పరీక్షలు నిర్వహిస్తోందని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి నరసారెడ్డి పేర్కొ న్నారు. సోమవారం పట్టణంలోని రోడ్లు భవనాలు అతిథి గృహం వద్ద నాయ కులు చెకుముకి పరీక్షల గోడపత్రికను విడుదల చేశారు. ఈనెల 25న పాఠశాల స్థాయి, అక్టోబర్ 1న మండల స్థాయి, 27 న జిల్లాస్థాయి, నవంబర్ 9న రాష్ట్ర స్థాయి పరీక్షలు జరుగుతా యని పేర్కొన్నారు. 8, 9, 10 వ తరగతుల అన్ని యాజమాన్యాల విద్యార్థులు ఈ పరీక్షలకు అర్హులు. రాష్ట్ర విద్యాశాఖ ఈ పరీక్షల నిర్వహణకు సహకరించమని ఉత్తర్వులు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వీర స్వామి, చిన్నారావు, శివారెడ్డి, అశ్వర్థ నారాయణ, సురేష్, హరిప్రసాద్, చంద్ర శేఖర్, గౌస్ ఖాన్, పాల్గొన్నారు.

# తమ స్థలాన్ని ఆక్రమించి దౌర్జన్యం చేశారని ఎస్పీకి ఫిర్యాదు

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్** : పుట్టపర్తి మండల పరిధిలోని పెదపల్లి గ్రామంలో తన అనుభవంలో ఉన్న భూమి నీ ఆక్రమించి తమపై దౌర్జన్యానికి దిగుతున్నారని పెదపల్లి గ్రామానికి చెందిన తిరుపాల్ నాయక్ సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు.పెదపల్లి పంచాయతీ పొలంలో సర్వేనెంబర్ 148–3 లో నా అనుభవంలో గల భూమి నందు ,నేను గ్రామంలో లేని సమయం చూసుకొని ఇదే గ్రామానికి చెందిన కొంతమంది టిడిపి సానుభూతిపరులు తన పొలంలోని కొబ్బరి చెట్లు,అల్లి నేరేడు చెట్లను పెకిలించి, కాంపౌండ్ కు నాటిన రాతికూసాలను సైతం పగలగొట్టి ధ్వంసం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. మాభూమినే కాక నా పక్కన గల పంచాయతీకి చెందిన 17 సెంట్లు సైతం ఆక్రమించినట్లు ఆయన ఫిర్యా దులో పేర్కొన్నారు. ఇదే విషయంపై వారిని నేను ప్రశ్నించగా నాపై దౌర్జన్యానికి దిగారని ఆయన పేర్కొన్నారు.వారి నుండి నాకు ప్రాణహాని ఉందని వారిపై చర్యలు తీసుకోవాలని ఎస్పీకి ఆయన విన్నవించినట్లు తెలిపారు.



# పేదలకు సంక్షేమం,అభివృద్ధి అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం .

### విలేకరుల సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్ధసారథి.



**మడకశిర, మేజర్ ,న్యూస్ :**రాష్ట్ర అభివృద్ధి,సంక్షేమ పాలన అందించడమే కూటమి ప్రభుత్వలక్ష్యం అని హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్ధసారథి తెలిపారు . స్థానిక పట్టణంలోని టిడిపి పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ,. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ,రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటున్న ప్రభుత్వం అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 100 రోజుల్లో 100కు పైగా చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు ప్రజా పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం సామాజిక పింఛన్లు రూ.3 వేలు నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాకుండా అధికారం లోకి వచ్చిన వెంటనే చెప్పిన మాట ప్రకారం లబ్ధిదారులకు పించన్ ను ఇచ్చి వారిని ఆదుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలిపారు .. అదేవిధంగా వికలాంగులకు ఆరువేల రూపాయలు, బెడ్ రిడెన్ వారికి రూ.15 వేల వరకు పెంచి వారి కుటుంబాలను ఆదుకున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని ఆయన తెలిపారు .గత వైసిపి ప్రభుత్వం లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ద్వారా ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని,అధికారంలోకి వచ్చిన వెంటనే ల్యాండ్ టాయాటలింగ్ యాక్ట్ ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించి,వారికి భరోసా ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వానిదే అని ఆయన తెలిపారు.అదే విధంగా నిరుద్యోగ యువతకు భరోసా కల్పిస్తూ, మెగా డీఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి మొదట సంతకం చేశారని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన వేతనాలు చెల్లించి,వారి జీవితాల్లో వెలుగు నింపిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్న రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ప్రస్తుత ప్రభుత్వం ముందుందని ఆయన తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం దాదాపు 12 లక్షల కోట్ల అప్పు చేసి మన ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పులకుప్పగా చేసి అంధకారంలోకి నెట్టారని ఆయన గత వైసిపి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.హామి లలో భాగంగా సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు పంపిణీ , .అదే విధంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను త్వరలోనే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు.అదే విధంగా హంద్రీ నీవా జలాల ద్వారా నియోజకవర్గానికి సాగునీరు అందిస్తామన్నారు. తప్పుడు వార్తలు ప్రచురించిన సాక్షిలో 100 రోజుల్లో ఏమీ సాధించలేదని తప్పుడు కథనాలు రాసిన సాక్షి దినపత్రిక ను ఆయన విమర్శించారు. గత గత వైసిపి ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే రాజు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



## సవాళ్లను అధిగమించి
# అనంతను అభివృద్ధి చేస్తాం

### ఢిల్లీ సదస్సులో అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ముందున్న పలు సవాళ్లను అధిగమించి అనంతపురం నగరాన్ని ఆధునికీకరణ వైపు అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని అనంతపురం నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం పేర్కొన్నారు. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని ఇండియా హేబిటేట్ సెంటర్లో నిర్వహించి నటువంటి సదస్సులో అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం పాల్గొని అనంతపురం నగరం సంబంధించిన పలు అంశాలను సదస్సులో పాల్గొని ప్రసంగించినారు. జగన్మోహన్ రెడ్డిగారి సహకారంతో అనంతపురం మాజీ ఎంపీ అనంత వెంకట్రామిరెడ్డి చొరవతో వైయస్సార్ ప్రభుత్వ హయాంలో గత ఐదు సంవత్సరాలలో అనంతపురంలో 1000 కోట్ల అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. స్వాతంత్ర కాలంలో నిర్మించినటువంటి టవర్ క్లాక్ బ్రిడ్జి సక్రమంగా లేకపోవడంతో బ్రిడ్జిని నిర్మించడంతోపాటు అండర్ పాస్ ను కూడా ఏర్పాటు చేశామన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొని వచ్చిన సచివాలయం వ్యవస్థ ప్రజల ఇళ్ళవద్దకే పాలన అందించి పలు సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అందివ్వడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అనంతపురం నగరంలో అర్బన్ హెల్త్ సెంటర్లు, నాడు నేడు ద్వారా పాఠశాలలో అభివృద్ధి చేశామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి 1,000 మంది మేయర్లతో ఇంటర్వ్యూలు నిర్వహించి ఇక్కడ పొందుపరచడం అన్నది ఎన్నో కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అనంతపురం నగరంలో కూడా రాబోవు రోజుల్లో పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలని ఈ సదస్సు వల్ల మరింత అవగాహన ఏర్పడిందన్నారు. ప్రస్తుతం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుతోపాటు ప్రభుత్వము, నగరపాలక ఆధ్వర్యంలో ముందు కు వెళ్లబోతున్నామన్నారు. అనంతపురం నగరంలో ఎలక్ట్రిక్ బస్సులు ఏర్పాటు చేస్తే ప్రజలకు కొంత ఉపయుక్తంగా ఉంటుందని ఉద్దేశంలో ఉన్నామన్నారు. రాబోవు రోజుల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసి తాగునీరు,వీధిలైట్లకు విద్యుత్తు తగ్గించే ఆలోచనలో ఉన్నామన్నారు. పేదలందరికీ ఇల్లు నిర్మాణం చేయాలంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ద్వారా చేపడితే వేగంగా పూర్తి అవుతాయన్నారు. అనంతపురం నగరానికి మరిన్ని నిధులు వస్తే మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం ఉంటుందని సదస్సులో వివరాలు తెలియజేశారు. ఢిల్లీలో జరిగినటువంటి సదస్సులో పాల్గొనడం వల్ల అనేక కొత్త విషయాలు తెలిశాయన్నారు.

# చంద్రబాబుతోనే ఏపి అభివృద్ధి సాధ్యం!

### రైతుల కష్టాలు స్వయంగా చూశా.. వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటా!!

**అతి త్వరలో బుక్కపట్నం, మారాల రిజ్వాయర్‌కు కృష్ణా జలాలు తీసుకొస్తా : ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన పాముదుర్తి ప్రజలు**

**బుక్కపట్నం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా బుక్కపట్నం మండలం పాము దుర్తి పంచాయతీలో ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. అంతకు ముందు గ్రామస్తులు ఎమ్మెల్యే, మాజీ మంత్రికి డప్పు వాయిద్యాల మధ్య టపాసులు కాల్చి పూలవర్షం కురిపించి అపూర్వ స్వాగతం పలికారు. తొలి సారి పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యే కి పూలవర్షం కురిపించి ప్రజలు నీరాజనాలు పలికారు. అనంతరం అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమ పాలన సాగుతోందని అన్నారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంస పాలన తో రాష్ట్రం ఆర్థికంగా బాగా దివాలా తీసిందన్నారు. అప్పుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ కు ఆపద్బాంధవుడిగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వ ముఖ్యమంత్రిగా ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ వంద రోజులు దిగ్విజయంగా పాలన సాగించారని గుర్తు చేశారు .గతఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ ఐదేళ్లలో తూచా తప్పకుండా అమలు చేస్తామని పేర్కొన్నారు . గత వైసీపీ పాలనలో రైతులు తీవ్ర కష్టాలను ఎదుర్కొన్నారనీ ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇది చంద్రన్న ప్రభుత్వం అని రైతుల కళ్లల్లో కన్నీళ్లు రాకుండా వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు. చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉన్నంత వరకు రాష్ట్రంలో ఆదర్శ పాలన కొనసాగుతుందని





ఆమె పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మిగతా అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు దీటుగా తయారుకావడం ఖాయమని అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్క పట్నంచెరువు, మారాల రిజర్వాయర్ కు అతి త్వరలో కృష్ణా జలాలు తీసుకొచ్చి అన్నదాతలను ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే నియోజకవర్గంలోని 195 చెరువులకు నీళ్లు బాధ్యత తీసుకుంటానని ఈ విషయంపై ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి ఇప్పటికే తీసుకుపోయానని గుర్తు చేశారు . అమడుగురు ఓడి చెరువు నల్లమాడ మండలాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందరినీ నీవ జలాలను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి నిధుల విడుదలకు ప్రత్యేకంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ ఎంపీడీవో మండలం పిఆర్ ఆర్డబ్ల్యూఎస్ విద్యుత్ ఇరిగేషన్ విద్య వైద్యం వ్యవసాయ ఇతర శాఖల అధికారులు, స్థానిక టీడీపీ,జన సేన ,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**పాముదుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర :** పందుర్తిలోని పాము దుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే రెడ్డి తనిఖీ చేశారు. ప్రజలకు ఏ రకాలు మందులు అందుబాటులో ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు ఉపయోగపడే మందులు టానిక్ వంటి మెడిసిన్ ను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు అలాగే పాము కాటు నివారణకు మందులు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు కాలం తీరిన మందులను తిరిగి వెనక్కి పంపాలని గడువు ఉన్న మందులను మాత్రమే ప్రజలకు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.

ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని గర్భిణీ స్త్రీలకు అందించాలని అక్కడ ఉన్న ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. అక్కడే ఉన్న గర్భిణీ స్త్రీలకు పసుపు కుంకుమ ఇచ్చి ఎమ్మెల్యే శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాము దుర్తీ హైస్కూల్లో చదివే 10 వతరగతి విద్యార్థులకు పాఠాలు బోధించారు. సైన్స్ సబ్జెక్టును ఎంచుకొని విద్యార్థులకు బోర్డుపై చిత్రాన్ని గీసి పిల్లలకు అర్థమయ్యేలా చెప్పారు. ఎమ్మెల్యే కాకుండా ఉంటే పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాలలో ఒక యజమాని గా కాకుండా ఒక ఆచార్యురాలుగా విద్యార్థులకు పాఠాలు చెప్పే వ్యక్తిగా నిలిచిపోయిందని అన్నారు. దేవుని ఆశీస్సులతో విద్యార్థులకు అంతా మంచి జరగాలని కోరుకుంటున్నట్లు ఆమె తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

### -పదిమంది అరెస్టు

### -రూ.1,50,000 నగదు రెండు సెల్ ఫోన్లు స్వాధీనం

**తాడిపత్రి మేజర్ న్యూస్ :** పేకాట స్థావరంపై తాడిపత్రి రూరల్ పోలీసులు సోమవారం దాడులు నిర్వహించారు. అందులో భాగంగా తాడిపత్రి మండల పరిధిలోని పులిపొద్దుటూరు గ్రామ సమీపంలో పెన్నా నది ఒడ్డున పేకాట ఆడుతున్న పది మందిని సీఐ శివ గంగాధర్ రెడ్డి ఆయన సిబ్బందితో కలిసి అరెస్ట్ చేసినట్లు డి.ఎస్.పి రామకృష్ణుడు తెలిపారు. అలాగే వారి వద్ద నుంచి 1 లక్ష 50 వేలు రూపాయలు నగదు తో పాటు రెండు సెల్ ఫోన్లు,మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు డి.ఎస్.పి పేర్కొన్నారు.





# తాడిపత్రిలో ఇది మంచి ప్రభుత్వం

తాడిపత్రి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి తీసుకున్న సందర్భంగా ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమాన్ని తాడి పత్రి పట్టణంలో సంజీవ నగర్ 29వ వార్డు నందు సోమవారం కౌన్సిలర్ కోట సుశీలమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ వంద రోజుల్లో సాధించిన సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి సంబంధించిన స్టిక్కర్ల ను ఇంటింటికి అతికించరు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ మా భాష, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇది మంచి ప్రభుత్వం - ఇది ప్రజల ప్రభుత్వం

తాడి పత్రి మేజర్ న్యూస్: ఇది మంచి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని టిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున అన్నారు. తాడిపత్రి పట్టణం 30 వార్డ్ భగత్ సింగ్ నగర్ లో "ఇది మంచి ప్రభుత్వం" అనే కార్యక్రమని సోమ వారం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన వంద రోజులలో సాధించిన పింఛన్ పెంపు. ల్యాండ్ టైటి లింగ్ యాక్ట్ రద్దు. నిరుద్యోగులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల. అన్నా క్యాంటీన్ ద్వారా ఐదు రూపాయలకే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ ప్రారంభిం చడం. ప్రతినెలా ఒకటో తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడ జరిగిందని ప్రజల వివరించారు. ఈ కార్యక్రమంలో. భగత్ సింగ్ సచివాలయం సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. లోకేష్, పవన్, అరవింద్, వివేక్, మహేంద్ర, అభిషేక్, రాజ్ కుమార్. పాల్గొన్నారు.

